ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 02, ఆగష్టు 2024 16 పేజీలు




## ఐదు నుంచి స్వచ్ఛదనం పచ్చదనం

గ్రామ గ్రామాన పారిశుద్ధ్య తాగునీటి పనులు చేపట్టాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

2వ పేజీలో...

# ఆందోళనలో.. సాగర్ రైతు

ప్రశ్నార్థకంగా ఆయకట్టు సాగు

ఆనవాళ్లు కోల్పోయిన కాలువలు



తల్లాడ మండలం అన్నారుగూడెం వద్ద అధ్వాన్నంగా ఉన్న సిరిపురం మేజర్ కాలువ

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: నాగార్జున్‌సాగర్ ఆయకట్టు రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఒక వైపు కృష్ణానదికి ఎగువన ఉన్న ప్రాజెక్టులు నిండి సాగర్ డ్యామ్‌కు వరద రావడంతో ఆనందించాల్సిన రైతులు కష్టాల కడలి చేరింది ఎట్లా అని భయపడిపోతున్నారు. గత పదేండ్లుగా నాగార్జున సాగర్ ఎడుమ కాలువ ఆయకట్టు పరిధిలోని బ్రాంచ్ కాలువలు, మేజర్లు, మైనర్లు, పంట కాలువలు రిపేర్లు లేక పూడిపోయాయి. ప్రస్తుతం సాగర్ నుంచి నీటిని విడుదల చేసిన ఆయకట్టు పొలాలకు నీరందే స్థితి లేదు. పంట కాలువల్లో మేజర్లలో పిచ్చిమొక్కలు పెరిగి పూడిక చేరుకొని ఆనవాళ్లు కోల్పోయాయి.

2వ పేజీలో...



2లో..

## గంగారం వద్ద ఘోర ప్రమాదం

లారీని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

ముగ్గురు మృతి

రామగోవిందాపురంలో విషాద ఛాయలు

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం గంగారం ప్రధాన రహదారి వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు



16లో..

## పేదలు, కష్టాలు ఉన్నంత వరకు కమ్యూనిజం ఉంటుంది

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



16లో..

## సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త

పోలీస్ కమిషనర్ సునీల్‌దత్




# ఆందోళనలో సాగర్ రైతు

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం జిల్లాలో నాగార్జునసాగర్ కింద 2లక్షల 54వేల270 ఎకరాల ఆయకట్టు స్థిరికరించబడి ఉంది. జిల్లాలో నాగార్జున సాగర్ కాలువ 15 మండలాలను చుట్టుముట్టి 300 చెరువులు, కుంటలు నీటితో నింపి లంకాసాగర్, వైరా, ఎత్తిపోతల పథకాలకు ఎస్ఆర్ఎస్సీ స్టేజి1, భక్తరామదాసు ప్రాజెక్టు కలిపి మొత్తం 5లక్షల 28వేల ఎకరాల్లో పండించే పంటలకు సాగర్ నీరు సరఫరా కావాల్సి ఉంది. జిల్లాలో మంగాపురం, బోనకల్లు, మధిర బ్రాంచ్ కాలువలతో కలిపి 160 కిలోమీటర్ల పొడవునా ప్రధాన కాలువల్లో సాగర్ నీరుపారుతుంది. సాగర్ కాలువ జిల్లాలో ప్రవేశించిన కూసుమంచి మండలం నుంచి పాలేరు రిజర్వాయర్ మీదుగా మున్నేరు వరకు58 కిలోమీటర్లు ప్రధాన కాలువ ప్రవహిస్తుంది. అటు తర్వాత మున్నేరు నుంచి వేంసూరు మండలం కుంచపర్తి వరకు 102 కిలోమీటర్లు 2వ జోన్‌లో ప్రవహించి కుంచపర్తి నుంచి కృష్ణాజిల్లాలోకి వెళ్లుతుంది. ప్రధానంగా ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, నేలకొండపల్లి,ముదిగొండ,ఖమ్మం రూరల్, ఖమ్మం అర్బన్,కొణిజర్ల, వైరా,బోనకల్లు, చింతకాని, తల్లాడ, ఏన్కూరు, కల్లూరు,సత్తుపల్లి పెనుబల్లి వేంసూరు మండలాల్లోని ఆయకట్టుకు నీరందిస్తుంది. గత ఏడాది వర్షాలు లేకపోవడంతో సాగర్ ఆయకట్టు కింద పంటలు పండక ఆయకట్టు భూములు బీడుగా మారి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పశుగ్రాసం సైతం దొరకని దయనీయస్థితి ఏర్పడింది. ఈ ఏడాది సాగర్‌జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులకు గాను 535 అడుగులకు చేరింది. దాంతో పాటు కర్ణాటకలోని అల్మటి డ్యామ్ పొంగి పొర్లి ప్రవహిస్తుండటం తుంగభద్ర, నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి నీరు శ్రీశైలానికి చేరుతుంది. దీంతో శ్రీశైలం డ్యామ్ నిండటంతో నాగార్జునసాగర్ డ్యామ్‌లోకి నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో 3లక్షల క్యూసెక్కుల నీరు శ్రీశైలం నుంచి సాగర్‌లోకి రోజు వచ్చి చేరుతుంది. ఈ పరిస్థితుల్లో డ్యామ్ పరిస్థితి ఆశాజనకంగా ఉండటంతో నీటిని ఆయకట్టు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**- నేడే నీటి విడుదల**

**పాల్గొననున్న నలుగురు మంత్రులు**

సాగర్ జలాశయం నుంచి నీటిని ఎడమ కాలువకు శుక్రవారం సాయంత్రం 4గంటలకు విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మిగిలిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మలనాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు నీటి పారుదలశాఖ ఉన్నత స్థాయి అధికారులు పాల్గొననున్నారు. నీటి విడుదల అనంతరం సాగర్ నుంచి 136 కిలో మీటర్లు ప్రవహించి 3రోజుల్లో పాలేరు జలాశయంలోకి చేరుతాయి. అక్కడ నుంచి లాంఛనంగా జిల్లాకు విడుదల చేస్తారు.

**- పూడిపోయిన కాలువలు నీరెట్లా ప్రవహించేది-**

నాగార్జున సాగర్ ప్రధాన కాలువ నుంచి నీరు బ్రాంచ్ కాలువలు, మేజర్లు, మైనర్లు, పంటకాలువలద్వారా ఆయకట్టుకు చేరాల్సి ఉంది. ఎక్కడ చూసినా కాలువలు ఆనవాళ్లు కోల్పోయాయి. గత ప్రభుత్వం సాగర్ కాలువను మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యం చేసింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా సాగర్‌ఆయకట్టుపై దృష్టి పెట్టలేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో సాగర్ నిండా నీళ్లు ఉన్నా పొలాలకు పారేది ఎట్లా అని రైతులు దిగాలుగా ఉన్నారు. ఆయకట్టు కింద బోర్లు, బావులతో పాటు నీటి సౌకర్యం ఉన్న రైతులు వరినారుమళ్లను పెంచుతున్నారు.

ఏ సౌకర్యం లేని రైతులు ప్రస్తుతం నీరు కాలువల ద్వారా అందితే తప్ప వరినారు పెంచే పరిస్థితి లేదు. ప్రధానంగా వరితో పాటు ఆయకట్టు క్రింద పత్తి, మొక్కజొన్న, మిరప తదితర పంటలను కూడా సాగు చేస్తున్నారు. ప్రభుత్వం పూడిపోయిన కాలువలు, లాక్‌లు, మేజర్ గేట్లపై దృష్టి సారించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# గంగారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపిన వివరాల ప్రకారం .... మండల పరిధిలోని రామ గోవిందాపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై గంగారం వైపు నుండి రామ గోవిందాపురం వెళ్తుండగా పాత పెట్రోల్ బంక్ సమీపానికి చేరుకోగానే అశ్వారావుపేట వైపుగా వెళ్లడానికి ఆగి వున్న ఏపి 16 పిఈ 3417 అనే నెంబర్ గల లారీని వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో ముగ్గురు వ్యక్తుల తలలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. రామగోవిందాపురం గ్రామానికి చెందిన బేతి సురేష్ (22), ముద్దిన వేణు (19), షేక్ కరిముల్లా విద్యార్థి (12) వీరు ముగ్గురు ద్విచక్రవాహనంపై గంగారం నుండి వారి స్వగ్రామమైన రామగోవిందాపురం వస్తుండగా పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీ కొట్టడంతో ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది .మృతి చెందిన ముగ్గురు రామగోవిందాపుం గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గంగారం హైస్కూల్‌లో చదువున్న షేక్. కరిముల్లా అనే విద్యార్థి పాఠశాల వదలడంతో బయట నిలబడి ఉండగా, ఈ ద్విచక్రవాహనంపై వస్తున్న సురేష్, వేణులు రమ్మని పిలవగా ద్విచక్ర వాహనం ఎక ్కడంతో విద్యార్థి అనంత లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు బాలుడిని చూసి కన్నీరుమున్నీరుగా విలపించడం పలువురిని కంటతడి పెట్టించింది. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశం వద్దకు వెళ్లి చనిపోయిన ముగ్గురి మృతదేహా లను పోస్టు మర్టం నిమిత్తం అంబులెన్స్‌లో సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

**మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సంతాపం :**

సత్తుపల్లి టూ అశ్వారావుపేటకు వెళ్లే ప్రధాన రహదారి గంగారం వద్ద ఆగి వున్న లారీని ఢీ కొట్టిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చనిపోయిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు మృతి చెందిన బేతి సురేష్, మద్దిన వేణు, షేక్. కరిముల్లా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఐదు నుంచి స్వచ్ఛదనం - పచ్చదనం

**ఖమ్మం, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

ఆగస్టు 5 నుంచి 9 వరకు రాష్ట్రంలో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, జిల్లా అటవీ అధికారి సిద్దార్ధ విక్రమ్‌సింగ్‌లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఆగస్టు 5 నుంచి 9 వరకు పచ్చదనం- పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్‌ను సీఎస్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ పారిశుద్ధ్యం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆగస్టు 5న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం పచ్చదన కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆగస్టు 6న త్రాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు ఆగస్టు 9న డ్రైడే ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్ నియమించాలని అన్నారు. ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారిని, మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులకు ప్రత్యేక అధికారులుగా నియమించాలని, గ్రామస్థాయి బృందంలో పంచాయితీ కార్యదర్శి ప్రత్యేక అధికారి, ఆశావర్కర్, గ్రామ సంఘంలోని 3ఆఫీస్ బేరర్స్, ఇతర గ్రామస్థాయి సిబ్బంది, వార్డ్ బృందంలో స్థానిక కౌన్సిలర్, కార్పొరేటర్, వార్డు అధికారి ప్రత్యేక అధికారి, రిసోర్స్‌పర్సన్స్ అధ్యక్షులు ఉంటారని సిఎస్ తెలిపారు. గ్రామాలు వార్డులలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జెడ్పి సిఈవో, డిఆర్డిఓలు జిల్లా పంచాయితి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పర్యవేక్షించాలన్నారు. భవిష్యత్తులో సైతం గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛదనం పచ్చదనం కొనసాగేందుకు ఇకపై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని సిఎస్ తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు రెగ్యులర్‌గా మానిటర్ చేయాలని సీఎస్ సూచించారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సిఎస్ అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టి, కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. సూచించిన ప్రకారం రోజువారి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఒ ఎస్.వినోద్, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డా.బి.మాలతి, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, వైరా, మధిర, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ర్యాలీ

## తహాశీల్దార్ కార్యాలయంలో ధర్నా

## సిపిఐఎంఎల్‌మాస్ లైన్ కమిటి

**కార్పొరేషన్,ఆగస్టు 1, ప్రభాతవార్త:**



గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాడ్ చేస్తూ ఆగస్టు 1న సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం డివిజన్‌కమిటి ఆధ్వర్యంలో ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ తొలుత కాలువ ఒడ్డు, పిఎస్ఆర్‌రోడ్డు మీదుగా తహాశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల ఆశోక్ మాట్లాడుతూ కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇల్లు, ఇళ్ళ స్థలాలు, తదితర అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తక్షణమే రేషన్‌కార్డులు ఇల్లు పెన్షన్స్ తదితర సమస్యలపరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పేదలకు 6 గ్యారెంటీల అమలు చేయకుంటే ఈనెల 8న కలెక్టరేట్ ముందు ఆగస్టు21 చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఖమ్మంనగరంలో పూర్తయిన వందలాది డబుల్‌బెడ్రూంలో ఖాళీగా ఉన్నాయని రాజీవ్‌గృహ 70ప్లాట్లు కూడా ఖాళీగా ఉన్నాయని అవి నిరుపయోగంగా ఉండటం కారణంగా కోట్లాది ప్రజాదనం వృదా అవుతుందని తక్షణమే పేదలకు వాటిని అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, శిరోమణి, శోభ సురేష్, జాస్మిన్,శారద, లెనిన్, లక్ష్మి నారాయణ,వెంకటేష్, కేశవులు, భాష, అంజలి,పద్మ, మౌనిక రామారావు, అనంత తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంబరాలు

**ఖమ్మం,ఆగస్టు 1,ప్రభాతవార్త:**



ఎస్సీ వర్గీకరణ సాధనకై మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల సుదీర్ఘపోరాటం ఫలితంగా ఏడుగురు సభ్యులతో కూడిన భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి,డివై చంద్రచూడ్ నాయకత్వంలో ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ తీర్పు వెల్లడించడం పట్ల మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఖమ్మంలోని అంబేద్కర్ చౌరస్తాలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.దేశం ఉన్న రాష్ట్రాలకు ఎస్సీ,ఎస్టీ కులాల్లో సమానత్వం కొరకు ఆయా రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చు అనే తీర్పు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలోని 85లక్షల మంది మాదిగ,ఉప కులాలకు నిజమైనటువంటి సామాజిక న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు నారపోగు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జినక వెంకన్న, రాష్ట్ర బాద్యులు జెల్లీపుష్పరాజ్, టీజీవో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు మోదుగు వెంకటేశ్వర్లు, జాంబవ వారసుల జిల్లా కన్వీనర్ కన్నారావు, మాతంగి ప్రసాద్, సంజీవరావు, మురళి,జాషువా, సాహిత్య వేదిక జిల్లా కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పాముల ప్రకాశ్‌రావు, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు తురుగుంటి అంజయ్య, రాము,శ్రీను, ఎంఈఎఫ్ టౌన్ బాద్యులు జె.వెంకటేశ్వర్లు, గోపాల్, మధు, నవీన్‌బాబు, సుభాష్ బాబు, కోట వెంకటేశ్వర్లు, కోట నాగేందర్, కోట తిరుపయ్య, ఆదామ్, ఎస్.వెంకటేశ్వర్లు, దారెల వెంకన్న,డి.లాజర్, సురేందర్, డేవిడ్, బరిగల యాదగిరి పాల్గొని టపాసులు కాల్చి కేక్ కటింగ్ చేసి తమ యొక్క హర్యాన్ని వ్యక్తం చేశారు.

# 51వ డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్

**కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



నగరంలో 51వ డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం ఆధ్వర్యంలో 15 మంది స్పెషల్ వర్కర్లతో ప్రదాన రహదారుల్లో ఉన్న చెత్తను గురువారం తొలగించారు. జెసిబిని కూడా ఏర్పాటు చేసి ప్రధాన కాలువలో ఉన్న పూడికను కూడా తీసేయటం జరిగింది. అదే విధంగా ఖాళీ స్థలంలో వున్న చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభ్రదం, చెన్నారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనటం జరిగింది.

# సీపీఎం సానుభూతిపరురాలి మృతి

**ఖమ్మం రూరల్,ఆగస్టు 1, ప్రభాతవార్త:**

మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరాలు వాసం జమలమ్మ (85) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. జమలమ్మ మృతదేహన్ని గురువారం సీపీఎం జిల్లా నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు సందర్శించి జమలమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలికి ఐదుగురు కుమారులు,నలుగురు కుమార్తెలు ఉన్నారు.మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ సిద్దినేని కోటయ్య, నాయకులు యల్లంపల్లి నాగయ్య, షేక్ రంజాన్ పాషా, పగిడిపల్లి ఉపేందర్, జక్కంపూడి సైదులు, బోడపట్ల శ్రీనివాస్, జక్కంపూడి కృష్ణ,సిరికొండ నగేష్, వేగినాటి ఫ్రాన్సిస్, మల్లెబోయిన రామకృష్ణ, గజ్జి పట్టాబి తదితరులు ఉన్నారు.

### ఏసీఎంతో సహా ముగ్గురు మావోయిస్టులు

# ఒక సానుభూతి పరుడు అరెస్టు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*
జిల్లాలోని దామరతోగు అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో తప్పించుకొని పారిపోయిన నిషేదిత మావోయిస్టుల ఆచూకి కోసం గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని దామరతోగు అటవీ ప్రాంతంలో నలుదికునకలా పోలీసు బలగాలను మోహరించి గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. దామరతోగు గ్రామానికి దక్షిణాన ఉన్న అటవీ ప్రాతంలో జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా గురువారం తెల్లవారుజామున ఉదయం 6.30 గంటల ప్రాంతంలో ముగ్గురు మగ వ్యక్తులు, ఒక ఆడ వ్యకినత పోలీసులను గమనించి దాక్కునేందుకు ప్రయత్నిస్తూ అనుమానాస్పదంగా కనిపించారు. వారిని పట్టుకొని విచారించగా వారిలో ఇద్దరు మగ వ్యక్తులు, ఒక ఆడ వ్యక్తి నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ దళ సభ్యులని, మరొక వ్యక్తి



గుండాల మండలం దామరతోగు గ్రామానికి చెందిన నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ సానుభూతి పరుడని తేలింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. పట్టుబడిన వారిలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా కుట్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని గొంద్ర గ్రామానికి చెందిన పొట్టం రాజు అలియాస్ జోగా 2016 నుంచి మావోయిస్టు పార్టీలో చేరి దక్షిన్ బస్తర్ డివిజన్‌లో రెండో సెంట్రల్ రీజినల్ కంపెనీలో దళ సభ్యుడిగా చేరాడు.

2022లో ఏసీఎంగా ప్రమోషన్ పొందాడు. ఇతను ఐఎన్ఎస్ఏఎస్ తుపాకీని కలిగి ఉన్నాడు. తెలంగాణ, ఛత్తీస్‌గడ్ రాష్ట్ర మావోయిస్టు పార్టీ సాయుధ దళ సభ్యులతో కలిసి తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో దాదాపు



42 హింసాత్మక సంఘటనలలో పాల్గొన్నాడు. ఇతని వద్ద నుంచి ఒక ఐఎన్ఎస్ఏఎస్ మారణాయుధాన్ని, దానికి సంబంధించిన 29 రౌండ్లు ఉన్న రెండు లోడెడ్ మాగ్జిన్స్, పౌచ్, ఆలీవ్ గ్రీన్ కలర్ యూనీఫార్మ్ స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బైరాంఘడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోల్నార్ గ్రామానికి చెందిన ఓయం పాండు అలియాస్ రమేష్, తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా దూదేకులపల్లి గ్రామానికి చెందిన పూనెం చుక్కి అలియాస్ తేజ అలియాస్ జోగీలతో పాటు సానుబూతి పరుడు శ్యామల ముఖేష్‌ను పట్టుకున్నట్లు చెప్పారు.

# సీనియర్‌న్యాయవాది 'వట్టికొండ' మృతికి సంతాపం

*కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:*
సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు (84) మృతికి సంతాపంగా గురువారం ఫుల్‌కోర్టు రెఫరెన్స్ ఏర్పాటు చేశారు. బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అభ్యర్ధన మేరకు జిల్లా కోర్టులో గురువారం ఫుల్‌కోర్టు రిఫరెన్స్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ... వట్టికొండ సురేష్‌బాబు న్యాయ వ్యవస్థకు అనేక సేవలందించారని, అటువంటి గొప్ప న్యాయవాదిని కోల్పోవడం చాలా బాధాకరమని, న్యాయమూర్తులు అందరి తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. అనంతరం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... వట్టికొండ సురేష్‌బాబు 61 సంవత్సరాల నుంచి న్యాయవాద వృత్తిలో విశిష్ట సేవలను



అందించారని ఉమ్మడి ఖమ్మం జిల్లా మదిర మండలం, అల్లినగరం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు వట్టికొండ నాగేశ్వరరావు, వెంకట నరసమ్మ దంపతులకు 1940లో జన్మించారని, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా తీసుకొని బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు అయ్యారని అన్నారు. సంతఆపం తెలిపిన వారిలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కే.సాయిశ్రీ, మూడవ అదనపు జడ్జి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివనాయక్, అసిస్టెంట్



గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబురావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పోసాని రాధాకృష్ణమూర్తి, వెలగల నాగిరెడ్డి, రావి విజయకుమార్‌లు పాల్గొన్నారు.

**న్యాయవాదులు విధులకు హాజరుకారాదు...**

సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు మృతి సందర్భంగా గురు, శుక్రవారాలు న్యాయవాదులు విధులకు హాజరు కారాదని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం సాయంత్రం వట్టికొండ సురేష్ బాబు అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం

## - బాణసంచా కాల్చి సంబురాలు చేసిన దళిత సంఘాల నాయకులు

*కొత్తగూడెం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*
ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ అనుకూలంగా గురువారం సుప్రీంకోర్టు తీర్పునివ్వడం దళిత సంఘాల ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచా పేల్చి సంబురాలు నిర్వహించారు. దశాబ్దాల కలని సాకారం చేస్తూ వెలువడిన తీర్పు దళిత గిరిజన వర్గాల కుటుంబాల్లో ఆనందాన్ని నింపిన దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా మంద కృష్ణమాదిగ వివిధ



దశల్లో పోరాటాలు చేశారని, ప్రతీ సీఎంకు వర్గీకరణఅంశం ప్రాధాన్యతను వివరించి కేంద్ర ప్రభుత్వాన్ని కూడా వర్గీకరణ ఆవశ్యకతను తెలియజేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూసపాటి శ్రీనివాస్, కనుకుంట్ల శ్రీనివాస్, మంద హనుమంతు, కోలాపురి ధర్మరాజు, మోరె భాస్కర్, కోట శివశంకర్, గాయత్రి నాగమణి, నిర్మల, జమలయ్య, మొగిలి, గడ్డం రాజశేఖర్, తంగెళ్ల లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రముఖ న్యాయవాది సురేష్‌బాబు మృతి

*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ప్రముఖ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు (85) చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఖమనమం జిల్లా మదిర తాలూకా అల్లినగరం గ్రామానికి చెందిన వట్టికొండ నాగేశ్వరరావు, వెంకట నర్సమ్మ దంపతులకు 1939లో సురేష్‌బాబు జన్మించారు. ఖమ్మంలోని ఎస్ఆర్‌అండ్ బీజీఎన్ఆర్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసి హైదరాబాద్ ఉస్మానియా లా కాలేజీ నుంచి లా పట్టా పొందారు. విద్యార్థి సంఘం నాయకుడిగా వీరి తండ్రి స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట నాయకులు వట్టికొండ నాగేశ్వరరావు బాటలో విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎస్ఆర్ కాలేజీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. పువ్వాడ నాగేశ్వరరావు, చేకూరి కాశయ్య, కోనేరు నాగేశ్వరరావు వీరి సమకాలికుడు. వట్టికొండ సురేష్‌బాబు భార్య రాజ్యలక్ష్మీ, కుమారులు విజయకుమార్, జయశ్రీ అమెరికాలో స్థిరపడానడరు. భజనమందిరం వద్ద ఉన్న ఆయన స్వగృహంలో మృతదేహాన్ని సందర్శనార్ధం ఉదయం 9 గంటల నుంచి ఉంచారు. శుక్రవారం మద్యాహ్నాం అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## తల్లాడలో ఎంఆర్‌పిఎస్, బిజేపి సంబరాలు




*తల్లాడ, ఆగస్టు 01 ప్రభాతవార్త*
సుప్రీం కోర్టు ఏబిసిడి వర్గీకరణను అమలుచేయాలని తీర్పునివ్వడం పట్ల అభినందనలు తెలియజేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు, బిజేపి నాయకులు కలిసి గురువారం మండల కేంద్రమైన తల్లాడ పురవీధులలో ఊరేగింపు చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ భారత ప్రధాని మోడి, ఉద్యమ యోధులు మందా కృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆపతి వెంకట రామారావు, చల్లా నాగులు, తేజావత్ బాలాజీ నాయక్, గాదె కృష్ణారావు, వాడవల్లి నాగేశ్వరరావు, రాయల రమేష్, గొల్లమందల నరేష్, చల్లా నరేష్, ఏపూరి వెంకటేశ్వరరావు, ఇస్నేపల్లి అశోక్, డి. వెంకటేశ్వర్లు, ఆశీర్వాదం, గొడ్ల వెంకటరత్నం, గొడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది సురేష్‌బాబు మృతి బాధాకరం



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*
సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు (84) మరణం బాధాకరమని, కమ్యూనిస్టు ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచి తనవంతు సహకారాన్ని అందించిన సురేష్‌బాబు లేనిలోటు తీర్చలేనిదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సురేష్‌బాబు మృతదేహాన్ని గురువారం సాబీర్‌పాషా సందర్శించి నివాళులర్పించారు. న్యాయ వ్యవస్థకు అనేక సేవలందించారని, నేటితరం న్యాయవాదులను సురేష్‌బాబు ఆదర్శమని అన్నారు. సురేష్‌బాబు మృతిపట్ల అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న కొత్తగూడెం ఎమెనమల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారని సాబీర్‌పాషా తెలిపారు.




## మాదిగ సంఘాల నాయకుల సంబురాలు

భద్రాచలంటౌన్,ఆగష్టు01,ప్రభాతవార్త:



షెడ్యూల్ కులాల ఎబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఎమ్మార్పీఎస్ -ఎంఎస్పీ ఇతర మాదిగ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. మందకృష్ణమాదిగ సుదీర్ఘ పోరాట ఫలితంగా విజయం సాధించినట్లు తెలియజేశారు. మాదిగలు ఐక్యంగా ఉద్యమించి సమస్యను పరిష్కరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అలవాల రాజా పెరియర్, ముద్ద పిచ్చయ్య, మేకల లత, మందల రవి, పుట్టపింజర ప్రకాష్, అరికెల్ల తిరుపతి, భీమపాక పెదరాజు, అడ్వకేట్ పేరాల నాగరాజు, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్, కనుకు శ్రీనివాస్, బొక్క రాంబాబు, తోకల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలి

**-సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపందా**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్ధానాలన్నింటిని తక్షణమే అమలు చేయాలని ముఖ్యంగా రేషన్‌కార్డులు, పెన్షన్ కార్డులు, ఇండ్లు లేని వారికి తక్షణమే మంజూరు చేయాలని, ఇంటి స్థలం ఉండి ఇళ్లు కట్టుకోలేని వారికి రూ.10లక్షలు మంజూరు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెచ్చెల కల్పన మాట్లాడుతూ .. సమస్యలు న్యాయమైనవని, ఎన్నికల్లో గెలుచుటకు వాగ్ధానం చేసినవే కాబట్టి తప్పక అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళనలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రేవతి, స్వాతి, షకీరా, ఫిర్దోజ్, వెంకటసుబ్బమ్మ, లక్ష్మక్క, మరియమ్మ, సునీత, జ్యోతి, దుర్గాభవాని, లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-ఎంపీడీవో జమలారెడ్డి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో బీ.టెక్ చదువుతున్న పేద విద్యార్థిని ఎడమకమంటి యామిని ఉన్నత చదువుల నిమిత్తం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ద్వారా రూ.8వేల ఆర్థిక సహాయాన్ని ఎంపీడీవో జమలారెడ్డి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ .. నిరుపేదలకు, అనారోగ్య బాధితులకు, బాధలలో ఉన్న వారికి సేవ చేయడంలో చేయూత ట్రస్ట్ ముందుటుండని, ట్రస్ట్ సేవలు అభినందనీ యమని కొనియాడారు. ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, ఉపాధ్యక్షు డు కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి గాది నర్సిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కే.వెంకటేశ్వర్లు, సభ్యులు శెనగ మల్లేశ్వరరావు, తమ్మినేని శ్రీనివాసరావు, పాల్వంచ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**-పోస్టల్ ఏఎస్పీ ఐ.అశోక్‌కుమార్**


భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భారతప్రభుత్వం తపాలా శాఖ భద్రాచలం సబ్ డివిజన్‌కు చెందిన బీఆర్ కాలనీ పోస్టు ఆఫీసు నందు డీసీడీపీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ ఐ.అశోక్‌కుమార్ మాట్లాడుతూ .. పోటీ ప్రపంచంలో తపాలా శాఖ గ్రామప్రజల కోసం గ్రామీణ, చిన్న మొత్తాల పొదుపు, సేవింగ్ అకౌంట్, పీపీఎఫ్, టీడీ, ఎస్‌సీఎస్ఎస్, ఎంఎస్ఎస్‌సీ, రింకరింగ్ డిపాజిట్‌తో అధిక వడ్డీ అకౌంట్, గ్రామీణ తపాలా జీవిత భీమా(ఆర్‌పీఎల్ఐ) ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్న వారు తపాలా జీవిత భీమా పథకం (పీఎల్ఐ) పొందవచ్చునని, తక్కువ ప్రీమియం అధిక బోనస్ పొందవచ్చునని తెలిపారు. ఐపీపీడీ ద్వారా జనరల్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి రూ.520 ప్రీమియంతో రూ.10లక్షల భీమా, రూ.755తో రూ.15లక్షల భీమా పొందవచ్చునని తెలిపారు. ప్రతి తపాలాకార్యాలయాలలో ఈ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోస్టల్ సిబ్బంది అందరూ ఈ పథకాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్‌మాస్టర్ బీ.రామ్మోహన్‌రావు, బీ.ఆర్.కాలనీ ఎస్పీఎంరవికుమార్, రామాలయం ఎస్పీయం భాస్కరశాస్త్రీ, ముఖ్య అతిధిగా హెచ్.ఎం శ్రీనివాసరావు, ఎంవోస్ ఆనందగోపాల్, దుర్గాప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ ధర్నా

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాలతో దుమ్ముగూడెం మండలంలోని నెలకొని ఉన్న సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. మండల పరిధిలోని తూరుబాక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ .. రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసిందని, పాలక వర్గాల పదవీకాలం పూర్తి అయ్యి 7 నెలలు కావస్తున్నా గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని, పాలక లేక, నిధులు లేక పంచాయతీలు, మౌళిక వసతుల కల్పన లేక ఉన్నాయని, పారిశుద్ధ్యం పడకేసిందని వారు దుయ్యబట్టారు. గ్రామాల్లో సరిగ్గా మంచినీళ్లు రాక, వీధిలైట్లు వెలగక, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించి పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, తునికి కామేష్, బొల్లి వెంకటరావు, దామెర్ల శ్రీనివాసరావు, జెట్టి రామకృష్ణ, గంట్ల సురేష్, రాయపూడి అనిల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంపీడీవో మృతదేహానికి నివాళులు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



ఎంపీడీవోగా పనిచేసిన రిటైర్డ్ అయిన బెక్కంటి శ్రీనివాసరావు అకాల మృతిపై దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు విచారం వ్యక్తం చేశారు. భద్రాచలంలోని బెక్కంటి శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. మృతిచెందిన బెక్కంటి శ్రీనివాసరావు కుమార్తె, దుమ్ముగూడెం మండలం కొత్తదంతెనం గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తుంది. సంతాపం తెలిపిన వారిలో ఆ పార్టీ నాయకులు మోతుకూరి శ్రీకాంత్, వరప్రసాద్, సిద్ధి మహేష్, తదితరులు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్ సవరించి వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించాలి

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :




ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని, తెలంగాణ రైతు సంఘ ఏఐకేఎస్ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు బొల్లి సత్యనారాయణ విమర్శించారు. గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తూరుబాక గ్రామంలో కేంద్రబడ్జెట్ ప్రతులను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని, బడ్జెట్‌లో మద్దతు ధరల చట్టం గురించి మాట్లాడలేదని, రైతాంగానికి ఉన్న వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని, స్వామినాధన్ సూచించిన సిఫార్సులు అమలు చేయాలని, కేరళ మాదిరిగా దేశ వ్యాప్తంగా రైతు రుణ విమోచన కమీషన్ చట్టం అమలు చేసి పార్లమెంట్‌లో ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముత్యాలరావు, గంపా నాగిరెడ్డి, బొల్లి సాయిబాబు, కందుళ నర్సింహారావు, బొల్లి ఖాదర్, బూడిద ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :




సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల వాగ్ధానాలను అమలు చేయడంలో విఫలం అయిందని, గ్యాస్ రూ.500లకే ఇస్తామని, రూ.800లు వసూలు చేస్తున్నారని, ఎవరికి కూడా తిరిగి డబ్బులు ఖాతాలో జమ అవ్వడం లేదని, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే లేదని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు నూపా అర్జున్, కొమరం బాబు, మిడియం శంకర్, విజయరావు, నాగేశ్వరరావు, లక్ష్మయ్య, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంపకం ముఖ్యం

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించి భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉండేలా చెట్లను పెంచాలని, దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు అన్నారు. ఐటీసీ ఎమ్మెస్కె బంగారు భవిష్యత్తు సహకారంతో మైరాడ్ స్వచ్ఛంద సంస్థ బయోడెవర్సిటీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ములకపాడు గ్రామంలో గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఈజీఎస్ ఏపీవో సుకన్య, ఐటీసీ ఎమ్మెస్కె ప్రాజెక్టు అధికారి గీత, పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ .. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మైరాడా సోషల్ మొబైలేషన్ ఎం.రాజు, బీ.నవీన్, ఆగ్రానమిస్ట్ మురళీ, గ్రామపంచాయతీ కార్యదర్శి సాహితి, ఉషారాణి, కిషోర్, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై నెలలో ఏరియాలో 92 శాతం బొగ్గు ఉత్పత్తి

**- అధిక వర్షాలతో ఉత్పత్తి లక్ష్య సాధనకు అంతరాయం**
**- విలేఖరుల సమావేశంలో ఏరియా జీఎం శాలెంరాజు**



*రుద్రంపూర్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియాకు 2024-25 ఆర్థిక సంవత్సరం జూలై నెలకు ఏరియాకు నిర్దేశించిన 9.98 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 9.18 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 92 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగిందని ఏరియా జీఎం శాలెంరాజు వెల్లడించారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.., అదే విధంగా 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై వరకు 45.11 లక్షల టన్నులకు గాను 41.76 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 93 శాతంతో ఉన్నామని ఏరియా జీఎం శాలెంరాజు అన్నారు. రోడ్డు, రైలు మార్గం ద్వారా 10.91 లక్షల టనునసల బొగ్గు రవాణా జరిగిందని, అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరం నాలుగు నెలల్లో 48.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, ఈ నెలలో జేవీఆర్వోసీలో 350 మిల్లీమీటర్లు, కిష్టారం ఓసీలో 521 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనందున ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించలేకపోయామని అన్నారు. కారుణ్య నియామకాల ద్వారా ఇప్పటి వరకు 582 మంది వారసులకు నియామక పత్రాలు అందించామని, 64 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లిచడం జరిగిందని, ఏరియాలో 10 లక్షల వరకు ఇంటి రుణంపై వడ్డీని హెచ్‌బీఎల్ఐఆర్ఎస్ కింద ధరఖాస్తు చేసుకున్న 291 మందికి గాను 230 మందికి చెల్లించడం జరిగిందని, మిగిలిన 61 మంది త్వరలో చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రమాదబీమా వర్తించే విధంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో సింగరేణి ఎంవోయూ చేసుకోవడం ద్వారా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో నెలసరి జీతం ఖాతా కలిగి ఉన్న ప్రతీ ఒక్క కాంట్రాక్టు కార్మికులకు 30 లక్షల పై చిలుకు ప్రమాదబీమా వర్తిస్తున్నందున ప్రతీ కాంట్రాక్టు కార్మికుడు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏజీఎం సివిల్ రామకృష్ణ, ఏజీఎం ఫైనాన్స్ హనా సుమలత, డీజీఎం పర్సనల్ శివకేశవరావు, డీజీఎం యోహాన్, ఏజెంట్ రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీరమేష్, ఏరియా వర్క్‌షాప్ డీజీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పారిశుధ్య పనులు నిర్వహించాలి



*చంద్రుగొండ, ఆగస్టు 1 - ప్రభాతవార్త:* చంద్రుగొండ మండలంలో పారిశుధ్య పనులు నిర్వహించకపోవడంతో ప్రజలు జ్వరాలు బారిన పడుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని మండల వ్యాప్తంగా పారిశుధ్య పనులు నిర్వహించి బ్లీచింగ్ చల్లి దోమలు మందు స్ప్రే చేపట్టాలని, పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరారావుల ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, నాగరాజు, మేడా మోహన్‌రావు, పూసం వెంకటేశ్వర్లు, చాపలమడుగు రామరాజు, సత్తి నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు నరుకుల్ల వాసు, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, మల్లెం వెంకటేశ్వర్లు, షేక్ బాద్‌షా, మల్లేష్, జానకీ రాములు, కాక లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం మనందరి బాధ్యత



*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:* స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో గ్రామాల్లో పారిశుధ్యం, అభివృద్ధికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. ఈ నెల 5 నుంచి 9 వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలపై రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీడియో సమీక్షను నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా చేపట్టాల్సి న రోజువారి కార్యక్రమాలు, సంబందిత అంశాలపై కలెక్టర్లకు సూచనలు చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ జిల్లా అధికారులతో మాట్లాడుతు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం విజయవంతం అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, ఇంకుడు గుంతలు, మొక్కలు నాటడం, రోడ్లపై గుంతలు పూడ్చటం కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు, పార్కులు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలను శుభ్రపరచాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనను కల్పించి, ప్రజలతో ర్యాలీలు, పాఠశాలల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. సామాజిక ప్రేరణను కలిగించేలా స్పూర్తివంతమైన నినాదాలను రూపొందిచాలన్నారు. కార్యాలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఇళ్ల ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలలను గుర్తించాలన్నారు. వీధి కుక్కల సంరక్షణ, నియంత్రణకు ప్రణాళికలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో ఓషద మొక్కలైన నల్ల ఉసిరి, రణపాల, తిప్పతీగ, తులసి తదితర మొక్కలను తప్పకుండా నాటాలని. మండలాల్లో ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను గుర్తించి పూడ్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ కృష్ణగౌడ్, డీఆర్‌డీవో విద్యాచందన, ఇరిగేషన్ ఈఈ అర్జున్, డీఎం అండ్‌హెచ్ఓ భాస్కర్‌నాయక్ పశుసంవర్ధకశాఖ అధికారి పురందేశ్వరరావు, పరిశ్రమలశాఖ అధికారి తిరుపతయ్య, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో స్కార్ఫ్‌డే

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:* ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్కార్ఫ్‌డే నఇర్వహించారు. అంతర్జాతీయ స్కార్ఫ్‌డే సందర్భంగా కబ్స్ బుల్‌బుల్స్‌కు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహ్మద్ ఖాసీం, ఉమెన్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నీసా, సోనా, బాధ్యులు



మేకల జ్యోతిరాణి, ఎండీ నసీంపాషా, మానకొండ ఉమా, జానకీ, కల్యాణి, శ్రీలత, మాధవి, సరోజ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*జూలూరుపాడు, ఆగస్టు 1 - ప్రభాతవార్త:* వర్షాకాలం నేపధ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని బొజ్జతండాలో హెల్త్ క్యాంపు నర్విహించారు. జ్వరాలు సర్వే చేస్తూ జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్న వారికి రకనతపోటు మధుమేహ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. జ్వరాలతో బాధపడుతున్న వారి రకనత నమూనాలను సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పరిసరాలు పరిశుభ్రతతో పాటు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రత్నకుమార్, ఏఎన్ఎం ఆశా, కార్యకర్తలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## తల్లిపాల వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



*కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు1 - ప్రభాతవార్త:* తల్లి పాలతో బిడ్డకు రోగనిరోధకశక్తి పెరిగి వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు.గురువారం కొత్తగూడెం కలెక్టరేట్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు గర్భిణీ, బాలింత స్త్రీలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ, ఆరోగ్యశాఖలు సమన్వయంతో తల్లిపాలతో చిన్నారులకు కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. పుట్టిన బిడ్డ మొదలుకొని మొదటి ఆరునెలల వరకు తల్లిపాలను మాత్రమే ఆహారంగా అందించాలని అటుపై పౌష్టికాహారంతో పాటు సాధ్యమైనంత ఎక్కువకాలం తల్లిపాలు బిడ్డకు ఇచ్చేలా పోషణ విధానంపై అవగాహనను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వేల్పుల విజేత, పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త సంపత్, ప్రాజెక్టు అసోసియేట్ బి.రాము, ప్రాజెక్టు స్థాయి సమన్వయకర్తలు రామకృష్ణ, శ్రీకాంత్, సోని తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేయించండి



*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:* మండలంలోని 31 పంచాయతీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి పారిశుధ్య పనులు వెంటనే చేపట్టాలని మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... తెలంగాణలో నూతన కాంగ్రెస్ ఏర్పడి నేటికీ ఎనిమిది నెలలు గడిచినరప్పటికీ గ్రామాల్లో నాటి నుంచినేటి వరకు పారిశుధ్య పనులు మందగించాయని, గ్రామాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండి వీధులు వాడలు మొత్తం మురికి కూపాలను తలపిస్తున్నాయన్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో ముఖ్యంగా గ్రామాల్లో దోమలు, ఈగలతో ప్రజలు విషజ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మంచినీటి బావుల్లో బ్లీచింగ్ వేసే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు కలుషిత నీరు తాగుతన్నారన్నారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలిగి పరిస్థితి లేదని, ఇదేంటి అని పంచాయతీ వర్కర్లు అడిగితే మాకు ఇప్పటి వరకు సరైన జీతం రాలేదని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్వర్‌పాషా, జక్కుల సుందర్, లావుడ్యా పూర్ణ, ఇక్బాల్, నక్కా మధు, కోరం చంద్రశేఖర్, బానోత్ శ్రీకాంత్, రజాక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను, చిర్రా వెంకన్న, మైనార్టీ నాయకులు రసూల్, కొల్లు కొండల్‌రావులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు తక్షణమే అమలు చేయాలి



*జూలూరుపాడు, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు, ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ప్రదర్శన చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ స్వాతిబిందుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూసునతన్నారని, తాము వృద్ధులవుతూ, తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లై పెండ్లిల్లై వేరుపడి ఇరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటి కోసం అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఊరించి ఉబ్బించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఎందుకు పనికిరాకుండా పోయాయని, ఎవరో ఒకరిద్దరికే అవి లభించాయని, అలానే కొతనత రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు లేక సంవత్సరాల కాలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మా, బాబురావు, కే.పద్మ, తాటి నరసింహారావు, కంగాల వెంకటమ్మ, తాటి రోహిణి, కారం సరోజిని, భూక్యా అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



*జూలూరుపాడు, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరంద్రకుమార్ కోరారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం సందర్భంగా ప్రధాన రహదారిపై ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. అంనతరం కేక్ కటింగ్ చేశారు. ఆటో కార్మికులు అనేక సమస్యలతో జీవనం కొనసాగిస్తున్నారని, ఇటీవల కాలంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో కారఇ్మకులకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, గార్లపాటి శివకృష్ణ, చాంద్‌పాషా, గార్లపాటి వీరభద్రం, పత్తిపాటి మహేష్, వల్లమల సామేలు, మల్కం వీరభద్రం, నేలాల నవీన్, నిమ్మటూరి లక్ష్మయ్య, కనకపుడి నరసింహారావు, మోదుగు దానేలు, నల్లగట్ల దామోదర్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



*రుద్రంపూర్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

ఏరియాలోని సత్తుపల్లి జేవీఆర్‌వోసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు కోరారు. ఈ సందర్భంగా పీవో ప్రహల్లాద్, మేనేజర్ దుర్గాప్రసాద్‌లను కలిసి వినతఇ పత్రాన్ని అందించారు. జేవీఆర్‌వోసీ, పీవీఎన్ కాలనీ పలు సమస్యలపై ఉద్యోగుల పలు సమస్యలపై చర్చించి వినతి పత్రం అందించారు. సత్తుపల్లి డిస్పెన్సరీ ఆధునీకరించి ఉద్యోగులకు సరైన వైద్య సౌకర్యాలు అందించాలని, అదే విధంగా పీవీఎన్ సెంటినరీ కాలనీలో ఆర్‌వోప్లాంట్ పనులు, కమ్యూనిటీ హాల్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీగల క్రాంతికుమార్, నాగ ప్రకాష్, కాసర్ల సమ్మయ్య, రామారావు, బాలాజీ, నాగేశ్వ్రరరావు, కుమార్, అశోక్, పోచం శ్రీణివాస్, మల్లారపు కొమరయ్యలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి



*ములకలపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ మండల కమిటి ఆద్వర్యంలో మండల వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కె మహాలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ముమ్మరంగా వర్షాలు పడుతున్నా శానిటేషన్ కార్యక్రమాలు మచ్చుకకు అయినా కనిపించడం లేదన్నారు. దీంతో ఎక 2డికక్కడ చెత్తా చెదారం పేరుకుపోయి అద్వానంగా ఉన్నాయని తక్షణం స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సున్నం నాగమణి, మండల బిఆర్ఎస అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, శనగపాటి మెహ్రారాణి, సీతారాములు, బండి కొమరయ్య, పుష్పాల చంద్రరావు, హనుమంతు, ఐతం నాగేశ్వరావు, కోంద్రు సుందర్‌రావు, సున్నం బాబూరావు, సూరం పుల్లారావు, తానం కృష్ణ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

*పాల్వంచ టౌన్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని, అన్నదానం ఎంతో పవిత్రమైందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో ఇటీవల కొడీ పీరీల మొహరం అనంతరం గురువారం అననదానం చేశారు. కొత్వాల భక్తులకు అన్నదానం చేశారు. ప్రతీ ఒక్కరూ తాము సంపాదించిన సొమ్ములో కొంత పేదలకు దానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, బాబుమియా, అజ్మత్ ఆలీ, యాకూబ్ ఆలీ, యాకూబ్ మియా, బాను, బషీర్, జాకీర్, రహ్మత్ ఆలీ, ఇయాసిన్, నజీర్‌పాషా, షాహీద్, హైదర్ ఆలీ, నాని, రషీద్, సమీర్, చోటు, ఖాసీం ఆలీ, హుస్సేన్, షకీల్, సాయి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం ఉత్సవాలు

*పాల్వంచ టౌన్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



పాల్వంచలో నవనగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణమాసం ఉత్సవాలు ఘనంగానిర్వహించారు. ప్రతీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి లక్ష్మీ అమ్మవారికి అభిషేకం జరపబడుతుంది. సాయంత్రం 6 గంటల నుంచి శాస్త్రనామ కుంకుమ పూజ నిర్వహించడం జరుగుతుం దని, శ్రావణమాసం సందర్భంగా ఉత్సవాలు ప్రారంభం, గోదా అమ్మవారి కల్యాణం, అభిషేకం, 9 గంటల నుంచి జరపబడుతుంది. భక్తులు అందరూ సకాలంలో దేవాలయానికి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాల ఆలయ అచార్యులు శేషాచార్యులు కోరారు.

## రైతుల రుణమాఫీ విషయంలో సందేహాలు
## తీర్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

*పాల్వంచ టౌన్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ విషయంలో రైతుల్లో నెలకొన్న సందేహాలు తీర్చేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతు రుణమాఫీ విషయమై రైతులు కొత్వాలను సంప్రదించగా గురువారం ఆయన స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. రేషన్‌కార్డు లేని వారు ఆధార్ కార్డులో పొరపాట్లు దొర్లి అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ కానీ వారు వివరాలు, వాటి సవరణలు రైతులకు వివరించాలన్నారు. పట్టాదారు పాస్‌బుక్ ఉండి కూడా రుణమాఫీ కానీ వారి నుంచి డాక్యుమెంట్లు తెప్పించి నివేదికలు తయారు చేయాలన్నారు. అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్‌తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏవో శంభోశంకర్, ఏఈవోలు భాను, శాంతి, అనురిక, సొసైటీ సీఈవో జి.లక్ష్మీనారాయణ, డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు గండు భరత్, రైతులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## సిఎంతో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయండి



*ములకలపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

ఆగస్టు 2న పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి పిలుపునిచ్చారు. పిఆర్‌టియు మండల శాఖ గురువారం పలు పాఠశాలలను సందర్శించినసభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఎనోన ఆటంకాలను అధిగమించి దాదాపు 30 వేల పదోన్నతులు పొంది వేలాదిగా బదిలీలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం ఎల్‌బి స్టేడియంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో సిఎం సమావేశం కానున్నారని అన్నారు. జిల్లాలో పదోన్నతి పొందిన ప్రతీ ఒక్కరూ తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పూర్ణ, రామస్వామి, సీతారాం, ఆనంద్, బుల్లయ్య, ఐటిడిఏ ప్రతినిధి హీరాలాల్ పాల్గొన్నారు.

## సొసైటీ సిఇఓగా కుంచారపు

*ములకలపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:*



ములకలపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం సిఇఓగా కుంచారపు శ్రీనివాసరావు నియామకం కాబడ్డారు. గురువారం సహకార సంఘ పాలకవర్గ సమావేశం సొసైటీ అధ్యక్షులు నడిపల్లి సునంద అధ్యక్షతన జరిగింది. ప్రస్తుతం ఇంచార్జి సిఇఓగా పనిచేస్తున్న సిహెచ్ మురళి స్థానంలో సిఇఓగా శ్రీనివాసరావును సంఘ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించింది. సంఘంలో రైతులకు రుణమాఫీ సభ్యులకు తిరిగి వారి రుణమాఫీ ఇచ్చిన మొత్తంను తిరిగి ఇస్తామని అన్నారు. అదే విధంగా సంఘంలో ఎరువులు అన్ని ఉన్నాయని కావల్సిన రైతులు ఆధార్‌కార్డు తీసుకువచ్చి ఎంఆర్‌పి ధరకే ఎరువులు కొనుగోలు చేసుకోవాలని సునంద పేర్కొన్నారు.

## ఆరు గ్యారెంటీలు తక్షణం అమలు చేయాలి



*ములకలపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెం టీలు తక్షణం అమలు చేయాలని ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ పేర్కొన్నారు. గురువారం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయంకు చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించి. పలు డిమాండ్‌లపై వినతిపత్రం అందజేశారు. భాస్కర్ మాట్లాడుతూ రావడానికి ఎన్నో వాగ్దానాలు చేయగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా వాగ్దానాల అమల్లో తాత్సారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్, కోర్స రామకృష్ణ, , నూపా సరోజిని, నకిరికంటి నాగేశ్వరావు, నాగేంద్రబాబు, వెంకటేష్, పద్దం లక్ష్మణరావు, ఒరుగంటి శ్రీను, ఎర్రయ్య, ఇబ్రహీం పాల్గొన్నారు.

# అమ్మఫౌండేషన్‌తో విస్తృత సామాజిక సేవలు

## -దివ్యాంగులకు ట్రైసైకిళ్ళ పంపిణీ చేసిన 'నందిని'



మధిర,ఆగస్టు1(ప్రభాతవార్త

సామాజికసేవ తత్పరతతో పద్దెనిమిదేళ్ళక్రితం ఏర్పాటుచేసిన అమ్మఫౌండేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషిచేయనున్నట్లు అమ్మఫౌండేషన్ ఛైర్‌పర్సన్ మల్లునందిని విక్రమార్క తెలిపారు. గురువారం మధిర క్యాంపుకార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దివ్యాంగులైన 100మంది కి ట్రైసైకిళ్ళను అమె అందచేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఫౌండేషన్ ద్వారా మెడికల్ క్యాంపులను, వృద్దులకు, వికలాంగులకు చేయూత, ట్రైసైకిళ్ళ పంపిణీ వంటి కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు అవసరమైన సహకారాలను, పుస్తకాల పంపిణీ, యూనిఫాంల అందచేత చేయడం జరుగుతున్నదన్నారు. అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ తమవంతు సహకారాన్ని తోడ్పాటును అందించడం జరుగుతున్నదన్నారు. నియోజకవర్గానికే పరిమితం కాకుండా జిల్లా స్థాయిలో కూడా ఫౌండేషన్‌ద్వారా కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు నందినివిక్రమార్క తెలిపారు.

**ల్యాప్‌టాప్ అందచేత :**

ఆల్‌ఇండియా స్థాయి ఎన్ఐటిలో 198వర్యాంకు సాధించిన మడుపల్లిగ్రామానికి చెందిన కనకపూడిస్నేహాకు నందినివిక్రమార్క రూ.60వేల విలువైన లాప్‌ట్యాప్‌ను దాత పుల్లకండంచంద్రశేఖర్‌ద్వారా అందచేసారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈమె విషయాన్ని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు వేమిరెడ్డిశ్రీనివాసరెడ్డి ద్వారా తెలుసుకున్న నందిని ల్యాప్‌టాప్‌అందిచేచర్యలు చేపట్టారు.

**పలువురికి పరామర్శలు :**

ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం విశ్రాంతి పొందుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రంగాఅప్పారావు, సిపిఎం సీనియర్ నాయకుడు కట్టాగాంధీ, కాంగ్రెస్ నాయకుడు బహాటంరాజు లను నందిని విక్రమార్క పరామర్శించారు. ఈకార్యక్రమాల్లో నాయకులు వేమిరెడ్డిశ్రీనివాసరావురెడ్డి, బుల్లెట్ బాబు, సూరంశెట్టి నాగభూషణం, సూరంశెట్టి కిశోర్, రంగాహనుమంతరావు, నిడమానూరువంశీ,దారాబాలరాజు,కోనధనికుమార్,సత్యంబాబు,అద్దంకిరవి, మల్లాదివాసులతో పాటు పలువురున్నారు.

### భాస్వరం ఎరువులు కరిగించు బ్యాక్టీరియా

# ఎరువు వాడకంతో అధిక ప్రయోజనం

## రైతులు వరి నారును ముంచి నాటు పెట్టే విధానంలో మెళకువలు పాటించాలి

కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జాస్తిపల్లి, కామేపల్లి గ్రామాలలో రైతు జర్పల ఉదియా వ్యవసాయ పొలంలో వానాకాలం పంట వరి నాట్లు వేస్తున్న క్రమంలో ఆయా నాటు వేసే క్షేత్రాలను ఖమ్మం డివిజన్ ఏడిఏ ఏ.శ్రీనివాసరావు, ఏవో బి.తారాదేవి గురువారం పరిశీలించి రైతులతో



భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా ద్రావణంలో వరి నారును ముంచి నాటు పెట్టే విధానం మీద డెమోన్‌స్ట్రేషన్ చేసి చూపించి



రైతులతో పాటు వారు కలిసి నాట్లు వేశారు.అనంతరం రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

**భాస్వరం ఎరువులు కరిగించు బ్యాక్టీరియా ఎరువు వాడకం విధానాలు...**

భూమిలో వేయుట.... : 2 కిలోల జీవన ఎరువును 200కిలోల పశువుల ఎరువుతో కానీ వాన పాముల యువతకాన్ని కలిపి వారం రోజుల పాటు నీడలో ఉంచి పంట వేసుకునే సమయంలో లేదా ఆఖరిదుక్కిలో అంటే విత్తిన వెంటనే నీటి తడిచి సమానంగా చల్లుకోవాలి.

**నారును ముంచి వాడే పద్ధతి...:** నారుమడి పంటలలో ఈ పద్ధతి భాగా ఉపయోగపడు తుంది.1కిలో జీవన ఎరువు పీఎస్బీ పొడిని 10లీటర్ల నీటిలో (1:10 నిష్పత్తిలో) భాగా కలిసి ద్రావణం తయారు చేసుకొని నారును ముఖ్యంగా వేరు భాగాలను ద్రావణాల్లో మునిగేలా 15 నుంచి 30 నిమిషాల పాటు ఉంచవలెను.ఈ విధంగా వరి కూరగాయల పంటలలో అన్ని రకాల పంటలలో పద్ధతి బాగా ఉపయోగపడుతుంది.

**భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా వలన ఉపయోగాలు...:..** పీఎస్‌బి జీవన ఎరువులు భూమిలో వేయడం వలన రసాయన ఎరువైన భాస్వరంకు అయ్యే ఖర్చును 20 నుంచి 30శాతం వరకు తగ్గించవచ్చునని, జీవన ఎరువులోని సూక్ష్మజీవులు వలన విత్తనం త్వరగా మొలకెత్తి ప్రక్క వేళ్ళు ఎక్కువగా వస్తాయని, పీఎస్‌బి జీవన ఎరువులు వాడడం వలన అధిక దిగులు పొందే అవకాశం ఉన్నదని, జీవన ఎరువులు వాడడం వలన రసాయన ఎరువులకు అయ్యే ఖర్చు తగ్గించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ విస్తరణాధికారి బి.జగదీశ్వర్, రైతులు బంధం శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# చేపల సొసైటీ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేత

కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం కొమ్మినేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో కొమ్మినేపల్లి, పండితాపురం గ్రామానికి చెందిన 106మంది గిరిజనులు నూతన సభ్యత్వం స్వీకరించారు.సభ్యత్వ గుర్తింపు కార్డులను డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగాసంఘం అధ్యక్షులు మేకల మల్లిఖార్జున్‌రావు పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా మల్లిబాబు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ.... ఏజెన్సీ ఏరియాలో గిరిజన చట్టం ప్రకారం చేపల సొసైటీలలో కొత్తగా గిరిజనులకు మాత్రమే సభ్యత్వం వచ్చే అవకాశం ఉందని, గత 50సంవత్సరాల నుండి కేవలం చేపల వృత్తిని ఆధారంగా చేసి జీవించుకునే కులాలకు సభ్యత్వ అవకాశం లేకుండా పోయిందని వాపోయారు.గతంలో సొసైటీలోని సభ్యులు నూతన సభ్యులు ఐకమత్యంతో కలిసి పని చేసుకోవాలని సూచించారు.కామేపల్లి మండలంలో గిరిజనులు, గిరిజనేతరులు అన్యోన్యంగా అన్నదమ్ముల్లాగా కలిసి మెలసి ఉన్నారని, గిరిజన చట్టం గురించి అవగాహన కల్పించి సంఘంలో సభ్యత్వం రావటానికి కృషి చేసిన సభ్యులు భూక్యా నాగేంద్రబాబుకు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్‌కు మల్లిబాబు యాదవ్ అభినందనలు తెలిపారు.ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంఘ సభ్యునికి రూ.5వేలు వితరణగా మల్లిబాబు యాదవ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రంమలో సంఘ అధ్యక్షులు మేకల మల్లిఖార్జున్‌రావు, ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరరావు,బానోత్ నర్సింహానాయక్, దారావత్ లాలు, శీలం పుల్లయ్య, దరావత్ లక్ష్మ, గుగులోత్ కిషన్, బండి పాపయ్య, చల్ల నర్సింహారావు, మామిళ్ళ చిన్న నర్సయ్య, అయితనబోయిన వీరభద్రం, రాయల నాగశంకర్, తురక బిక్షం, బత్తుల ఉపేందర్, చల్ల మల్లయ్య, డేరంగుల తిరుపయ్య, మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పోస్టల్‌శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మధిర,ఆగస్టు1(ప్రభాతవార్త

పోస్టల్ శాఖద్వారా పిల్లలు,పెద్దలు,వృద్దులకు అందుబాటులో ఉన్న పలు స్కీంలు,సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధిర డివిజన్‌పోస్టల్ అధికారి ఆర్.కోటేశ్వరరావు కోరారు. గురువారం సిరిపురం సబ్ ఆఫీస్ పరిధిలోని గ్రామాలలో ఆయన భారత ప్రభుత్వ కార్యక్రమంలో బాగంగా డిసిడిపి నిర్వహించారు. కేంద్రప్రభుత్వం పోస్టాఫీస్‌ల ద్వారా అన్ని వయస్సుల వారికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు మహిళాసమ్మాన్‌యోజన, ఆడపిల్లలకు సుఖన్యసంవృద్ది యోజన లాంటి పథకాలతో పాటు గ్రామీణ తపాలా అన్నిపోస్టాఫీసులలో లభిస్తున్న అన్నిరకాలుగా లబ్దిపొందే చిన్న మొత్తాల పొదుపు, బ్యాంకింగ్,ఇన్సూరెన్స్ సేవలను వివరించిన ఆయన వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మాదిగలకు నిజమైన గుర్తింపు సుప్రీంతీర్పు

మధిర,ఆగస్టు1(ప్రభాతవార్త



సుప్రీంకోర్టు ఎస్సీవర్గీకరణ అంశంపై ఇచ్చిన చారిత్రాత్మకతీర్పు మాదిగలకు నిజమైన గుర్తింపును ఇచ్చేదిగా, ఈసామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు,యువతకు భావితరాలకు మార్గదర్శిగా మారనున్నదని మున్సిపల ఛైర్ పర్సన్ మొండితోకలత, బిఆర్ఎస్ జిల్లానాయకుడు మొండితోకజయాకర్‌లు అన్నారు. గురువారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం వీరు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎస్సీవర్గీకరణను చేయాలని పోరాటం చేస్తున్న మాదిగజాతికి ఇన్నాళ్ళకు సుప్రీం న్యాయమైన తీర్పును వెలువరించి వారి జీవితాలలో చట్టబద్దంగా వెలుగులు నింపిందని అభిప్రాయపడ్డారు.

## ప్రతి సోమవారం ప్రజావాణి...

ఎర్రుపాలెం, ఆగస్టు 1, ప్రభాతవార్త :



ఈ నెల 5 నుండి ప్రతి సోమవారం ఉదయం 10:30, మధ్యాహ్నం 1గంటల వరకు తహాశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ ఎం ఉషా శారద గురువారం తెలిపారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ కన్వీనర్‌గా అన్ని శాఖల అధికారులు ప్రజావాణిలో పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యలపై ఖమ్మం వెళ్ళకుండా ఇక్కడే మండల అధికారులకు విన్నవించుకోవచ్చని తహాశీల్దార్ పేర్కొన్నారు.

## మందాకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

బోనకల్, ఆగస్టు 01, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు అలుపెరగని పోరాటం నిర్వహించిన మందా కృష్ణ మాదిగ చిత్రపటానికి ఎంఆర్‌పిఎస్ బోనకల్‌లో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. టపాసులు పేల్చి ఎంఆర్‌పిఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకట రత్నం మాదిగ, కోట హనుమంతరావు మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు తోటపల్లి చిన్నసైదులు మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి బలవంతపు నరసింహారావు, మర్రికంటి గంగాధర్ మండల నాయకులు మంద ఆశోక్, మర్రి కరణం, వేల్పుల అర్జున్, తాళ్లూరి ప్రకాశం, పాటిబండ్ల నవీన్, ఎమ్మార్పిఎస్ శ్రేయాభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో.. సర్కార్ దవాఖానాలు

**పేరుకే పెద్దాసుపత్రి**
**డాక్టర్ల ఆలస్యంతో రోగుల ఇక్కట్లు**
**సర్కార్ దవాఖానాల్లో దుర్గంధం**
**జిల్లాలో మారని పీహెచ్‌సీల తీరు**
**అడుగడుగునా నిర్లక్ష్యం**
**ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు**
**సకాలంలో అందని అత్యవసర సేవలు**
**గిరిజనులకు అందని ద్రాక్షలా సర్కార్ వైద్యం**
**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలేవి**
**పీహెచ్‌సీలు, జిల్లా ఆస్పత్రి, వైద్య విధాన పరిషత్‌లో ఎంబీబీఎస్ వైద్యుల కొరత**
**జిల్లామంత్రులు, కలెక్టర్, పీవోలు ప్రత్యేక దృష్టి సారించాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి - ప్రభాతవార్త:**

**"ఎంతో నైపుణ్యం కలిగిన.. నిష్ణాతులైన వైద్యులు ఉన్నారు... ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు అని చెప్పుకుంటున్న సర్కార్... మాటలకే తప్ప చేతల్లో ఏమీ చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్కార్ దవాఖానాలకు వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఎందుకంటే డాక్టర్ సార్ ఎప్పుడొస్తాడో.. ఎప్పుడు వెళ్తాడో తెలియదు... ఒక్కోసారి క్యాంపులని వెళ్తే మాత్రం ఆ రోజు వేస్ట్ అయినట్లే... ఉన్న ఒక్క వైద్యుడు కూడా లేకపోవడంతో ఏం చేయాలతో తెలియక నర్సులను అడిగి ఏదో ఒక మాత్రలు తెచ్చుకుంటున్నారు. ప్రతీ పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండాలి కానీ ఒక్కరు మాత్రమే ఉంటున్నారు. అది కూడా సమయానికి రాకుండా అసలే అనారోగ్య సమస్యతో బాధపడే వారిని మరింత బాధపెడుతున్నారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రితో పాటు అన్ని పీహెచ్‌సీల్లో సమస్యలు తిష్ట వేశాయి. రోగులను ప్రాణాపాయం నుంచి కాపాడే వెంటిలేటర్లు పని చేయడం లేదు. కొన్ని రోజులుగా మందులు, ఇంజక్షన్ల కొరత ఏర్పడింది. డ్రైనేజీ లీకై ఆస్పత్రి అంతా దుర్గంధం వెదజల్లుతోంది. జిల్లాలో 29 పీహెచ్‌సీలు ఉన్నాయి. 4 అర్బన్, 5 సీహెచ్‌సీలు ఉన్నాయి.**

పేదవాడికి వైద్యం అందని ద్రాక్షలా మారిందనే చెప్పాలి. ఎందుకంటే ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునే స్థోమత లేక, సర్కార్ దవాఖానాల్లోనే గంటలకొద్ది నిరీక్షించి వైద్యులు వచ్చినప్పుడు చూపించుకొని వారు ఇచ్చే ఏదోఒక మాత్రలు తీసుకొని వెళ్లక తప్పడం లేదు. సర్కార్ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం కూడా పోతోందని పలువురు చెప్పకనే చెప్తున్నారు. సమస్యల వలయంలో సర్కార్ దవాఖానాలు నడుస్తున్నాయి. డాక్టర్ ఉంటే కాంపౌండర్ ఉండడు, నర్సులు ఉంటే ఫార్మాసిస్టులు ఉండరు, ల్యాబ్ టెక్నీషియన్ ఉంటే ఇంకో సిబ్బంది ఉండరు... ఇలా ఆస్పత్రుల తీరు మారుతోంది. ఎందుకంటే ప్రభుత్వ ఆస్పత్రులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో వైద్యులు, సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా మారుతోంది. ఉదయం 9 గంటలు అయినా కానీ వైద్యులు రాకపోవడంతో మారుమూల గ్రామాల నుంచి ఎలాంటి ప్రయాణ సౌకర్యం లేనివారు కాలినడకన వచ్చి వైద్యుల కోసం నిరీక్షించి క్యూలో నిలబడి ఆలస్యమైనా కానీ వైద్యపరీక్షలు చేయించుకొని సాయంత్రానికి కానీ ఇంటికి వెళ్లడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉన్నారు కానీ పేదవాడికి సరైన వైద్యం అందడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అన్ని వేళల్లో అందుబాటులో ఉండే వైద్యులు... వారే ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తుంటే సమయపాలన ఎందుకు పాటించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## - ఇక్కడ హాజరు.. అక్కడ విధులు...

జిల్లాలోని చాలా వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీస్ చేసుకుంటున్నారు. ప్రసూతి వైద్యులు అయితే ఇక చెప్పనక్కర్లేదు.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు లేక ప్రైవేట్ వైద్యులను తీసుకుంటే వారు కూడా సమయానికి రాకుండా వారి ఆస్పత్రుల్లో పనులు పూర్తి అయిన తర్వాతనే తీరిగ్గా ప్రభుత్వ దవాఖానకు వస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు బయట ప్రాక్టీస్ చేయవద్దు. కానీ వారంతా బయట ప్రాక్టీస్ చేస్తున్నారు. మొత్తం 33 మంది ఎంబీబీఎస్ డాక్టర్లు వైద్య విధాన పరిషత్‌లో విధుల్లో చేరాల్సి ఉంది. ఇల్లెందులో, అశ్వారావుపేట, భద్రాచలం, మణుగూరులో గైనకాలజిస్టు వైద్యులు కొరత ఎక్కువగా ఉంది. అదే విధంగా మత్తు వైద్యుల కొరత కూడా ఉండనే ఉంది. అశ్వారావుపేటలో అదనపు పడకల కోసం రూ.38 కోట్లు మంజూరు చేశారు. ఎలక్షన్ కోడ్ వల్ల పేపర్లకే పరిమితం అయింది. చర్ల ఆస్పత్రికి కూడా రూ.10 కోట్లు మంజూరయ్యాయి. భద్రాచలంలో 20 మంది ఏఎన్ఎంలు, నలుగురు గైనకాలజిస్టు, మత్తు డాక్టర్ల కొరత ఎక్కువగా ఉంది. వేతనాలు తీసుకుంటున్నారు కానీ వైద్యులు మాత్రం ఉండ టం లేదు. ప్రైవేట్ ఆస్పత్రులు నడుపుకుంటున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని 15 పీహెచ్‌సీల్లో 24 గంటల వైద్య సేవలు ఏర్పాటు చేసినా కానీ కేవలం ఒక్క డాక్టర్ ఉండటంతో 24 గంటల వైద్య సేవలు పూర్తిగా అందడం లేదు.

## - వెంటిలేటర్ల కొరతతో రోగుల ఇక్కట్లు...

జిల్లా ఆస్పత్రిలో రోజూ 300 మంది ఓపీ ఉంటుంది. పురుగుల మందు తాగిన, క్షతగాత్రులు, ప్రమాదాల బారిన పడి. మెదడు, వెన్నుపూస సమస్యలతో బాధపడేవారికి, విషం తీసుకున్న వారికి శ్వాస వ్యవస్థలో సమస్యలు ఏర్పడితే వెంటిలేటర్ ద్వారా ఆక్సీజన్ అందిసానతరు. జిల్లా 2021-22 సంవత్సరంలో పీఎంకేర్ పథకం కింద 28 వెంటిలేటర్లు కేటాయించారు.వీటిలో ఒకటి భద్రాచలం పంపించగా, 10 వెలిటర్లు జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రెండు మాత్రమే పనిచేస్తుండగా మిగతా 8 పనిచేయడం లేదు. మరో 17 వెంటిలేటర్లకు కనెక్షన్లనే ఇవ్వలేదు. కరోనా సమయంలో అనేక కంపెనీలె వెంటిలేటర్లు వితరణ చేసినా వాటిని ఇన్‌స్టాల్ చేయలేదు. వెంటిలేటర్ వ్యవస్థపై ఆస్పత్రి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. జిల్లా సర్వజన ఆస్పత్రి అని పేరుకే కానీ సమస్యలతో సహజీవనం చేయక తప్పడం లేదని రోగులు చెప్తున్నారు. అయితే జిల్లా సర్వజన ఆస్పత్రిలో మందుల కొరత ఎక్కువగా ఉండటంతో రోగులకు వైద్యులు రాసిన మందులను బయట ప్రైవేట్ మెడికల్ షాపుల్లో తీసుకోవాల్సి వస్తోంది. అజిత్రోమైసిన్, గ్యాస్, దగ్గు, జలుబు తదితర మాత్రలు కొన్ని రకాల యాంటీబయాటిక్స్ అందుబాటులో లేవు. పారాసిట్మల్ 250 ఎంజీ సిరప్, డోలో 650 దగ్గు మందులు రావడం లేదు. ఫాటప్ ఇంజెక్షన్లు, శస్త్రచికిత్స చేసిన వారికి నొప్పులు ఉన్న వారికి ఇచ్చే డైక్లో ఇంజెక్షన్లు లేవు. మెట్రోజిల్ రావడం లేదు. జిల్లా ఆస్పత్రికి కావాల్సిన మందుల కోసం ఈ ఔషద్‌లో ఇండెంట్ పెడితే తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 80 శాతం ఇస్తారు. మిగతా 20 శాతం జిల్లా ఆస్పత్రి నిర్వహణ అధికారి మందులు, సర్జికల్స్, డ్రగ్స్, ఆక్సిజన్, ల్యాబ్‌లోని రసాయన పదార్థాలు కొనగోలు చేయాలి. ఇందుకోసం టెండర్ ప్రక్రియ నిర్వహించాలి. కానీ టెండర్ ప్రక్రియ లేకుండానే కొటేషన్ తెప్పించి మందులు కొనుగోలు చేయడంతో వివాదాలకు దారితీసోనతంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే సర్వజన ఆస్పత్రి సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేరు. సిబ్బంది సరిగా లేరు. ఫ్యాన్లు లేక ఇక్కట్లు పడుతున్నారు. ఐసీయూలో ఏసీలు పనిచేయడం లేదు. చెత్తాచెదారం అంతా ఆస్పత్రి ఆవరణలోనే పడేస్తున్నారు. రామవరం మాతాశిశు కేంద్రంలో సమస్యలు తిష్టవేశాయి. మాతాశిశు కేంద్రంలో ఉదయం 10 గంటలైనా వైద్యులు రావడం లేదు. మందులు కూడా బయట నుంచి తెప్పించుకోక తప్పడం లేదు. ఎక్స్‌రేలు, ఇతర పరీక్షలు కూడా బయటనే చేయించుకోవాలని సిబ్బంది సూచిస్తున్నట్లు రోగులు ఆరోపిస్తున్నారు. 40 మంది వైద్యులు మాత్రమే ఉన్నారు. ఇంకా వైద్యుల కొరత ఉంది. పాల్వంచ సీహెచ్‌సీలో వైద్యుల కొరత ఉంది. పాల్వంచలో మొత్తం 5 పీహెచ్‌సీలు, చుంచుపల్లి (పెనగడప), లక్ష్మీదేవిపల్లి (రేగళ్ల), సుజాతనగర్ పీహెచ్‌సీల్లో కూడా వైద్యుల కొరత ఉంది. భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో వైద్యుల కొరత కూడా ఉంది. వైద్య విధాన పరిషత్ పరిధిలోని పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట, భద్రాచలం, చర్లలో వైద్యుల కొరత బాగానే ఉంది. ఇల్లెందు, అశ్వారావుపేట, భద్రాచలం, చర్ల, మణుగూరులో గైనకాలజిస్టు, మత్తు డాక్టర్లు లేరు. డీఎంహెచ్‌వో పరిధిలోని పీహెచ్‌సీల్లో కూడా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. మొత్తం 29 పీహెచ్‌సీలు, 4 యూపీహెచ్‌సీలు, 5 సీఎస్‌పీలలో 15 పీహెచ్‌సీలు 24 గంటల వైద్య సేవలు అందిస్తున్నాయి. ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్క డాక్టర్‌తోనే నెట్టుకొస్తున్నారు.

## - ఆస్పత్రుల సమస్యలపై జిల్లా మంత్రులు దృష్టి సారించాలి

జిల్లాలో ఉన్న 29 పీహెచ్‌సీలు, 4 యూపీహెచ్‌సీలు, 5 సీహెచ్‌సీలలో నెలకొన్న సమస్యలపై జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలు దృష్టి సారించాలి. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్‌వ్యాధుల ప్రబలే ప్రమాదం ఉన్నందున ఆస్పత్రిలో వైద్యుల నియామకాలతో పాటు సిబ్బంది, స్వీపర్లు, ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతీ పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు తప్పక ఉండాలి. కానీ అక్కడ మాత్రం ఒక్కరే వైద్యులు ఉండి విధులు నిర్వహిస్తున్నారు. ఉన్న ఒక్క డాక్టర్ సార్ కూడా సకాలంలో రావడం లేదు. వచ్చినా కానీ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు, ఫీల్డ్ విజిట్ ఉంటే మాత్రం ఆస్పత్రికి వచ్చిన రోగులు గంటల తరబడి నిరీక్షించక తప్పడం లేదు. అదే విధంగా స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది, స్వీపర్లు ఇలా అన్ని రకాల సమస్యలు ఉన్నా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. రోజుకు సుమారు 200 మంది వరకు ఓపీలు ఉండటంతో ఒక్క డాక్టరే వారిని చూసి మందులు రాసి పంపించాలంటే గంటల తరబడి మిగిలిన వారు క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోంది. కొంతమంది అయితే నిలబడలేక అక్కడే కూర్చోవాల్సి వస్తోంది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రభుత్వ దవాఖానాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ సైతం ప్రభుత్వ దవాఖానాల్లో సిబ్బంది, వైద్యుల కొరతను తగ్గించాలని ఏజెన్సీ ప్రజలు కోరుకుంటున్నారు.

## - వైద్యుల కొరత ఉంది.. ఉన్నతాధికారులకు నివేదించాం : డాక్టర్ రవిబాబు, డీసీహెచ్ఎస్

ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యుల కొరత ఉందని ఉన్నతాధికారులకు నివేదించాం. కొన్ని పీహెచ్‌సీలను 24 గంటల వైద్యసేవలుగా మార్చడంతో ఉన్న ఒక్క డాక్టర్ 24 గంటలు విధులు నిర్వహించాలంటే కష్టతరంగా మారుతోంది. మొత్తం 33 మంది ఎంబీబీఎస్ డాక్టర్లు వైద్య విధాన పరిషత్‌లో విధుల్లో చేరాల్సి ఉంది. ఇల్లెందులో, అశ్వారావుపేట, భద్రాచలం, మణుగూరులో గైనకాలజిస్టు వైద్యులు కొరత ఎక్కువగా ఉంది. అదే విధంగా మత్తు వైద్యుల కొరత కూడా ఉండనే ఉంది. అశ్వారావుపేటలో అదనపు పడకల కోసం రూ.38 కోట్లు మంజూరు చేశారు. ఎలక్షన్ కోడ్ వల్ల పేపర్లకే పరిమితం అయింది. చర్ల ఆస్పత్రికి కూడా రూ.10 కోట్లు మంజూరయ్యాయి. భద్రాచలంలో 20 మంది ఏఎన్ఎంలు, నలుగురు గైనకాలజిస్టు, మత్తు డాక్టర్ల కొరత ఎక్కువగా ఉంది. వైద్యులనియామకానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటే అన్ని ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతాయి. నూతన కలెక్టర్‌కు ఈ విషయాన్ని తెలియజేశాం. అందుకు తగిన ఫైల్‌ను కూడా అందించాం. ఏజెన్సీ ప్రాంతంలో వైద్యుల కొరత తీర్చేందుకు కలెక్టర్ చొరవ తీసుకుంటున్నారు.

### గుండాల మండలంలో...

గుండాల పీహెచ్‌సీలో ప్రభుత్వ వైద్యశాల 24 గంటల ఆస్పత్రి ఇదనదరు డాక్టర్లకు గాను ఒక్కరే ఉన్నారు. ఈ నెల 5న మండలానికి వచ్చిన కలెక్టర్‌కు విన్నవించగా మరో మెడికల్ ఆఫీసర్‌ను మురళిని కేటాయించినట్లు సమాచారం. ఇంకా విధుల్లో చేరలేదు. ఓపీ చూసుకొని హెల్త్ క్యాంపులకు వెళ్తే హాస్పిటల్ వద్ద రోగులు ఇబ్బంది పడుతున్నారు. వైద్యుడు లేక ప్రస్తుతం డాక్టర్ ఖాళీ ఫార్మాసిస్టు ఒకటి ఖాళీ గుండాల సబ్ సెంటర్ సెకండ్ ఏఎన్ఎం లేక ఇబ్బందులు పడుతున్నారు.

### బూర్గంపాడు మండలంలో...

బూర్గంపాడు మండల పరిధిలోని మోరంపల్లి బంజర పీహెచ్‌సీలో ఇదనదరు వైద్యులు ఉన్నారు. డాక్టర్ లక్ష్మీ సాహితి, డాక్టర్ స్పందనలు విధులు నిర్వహిస్తున్నారు. కాగా జిల్లా మలేరియా అధికారిగా డాక్టర్ స్పందన నియమితులు కావడంతో ప్రస్తుతం ఒక్క డాక్టర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం కావడంతో రోగుల సంఖ్య 200 మంది వరకు ఉంటోంది. దీంతో ఒక్కరే డాక్టర్ విధులు నిర్వహించడం కష్టంగా మారుతోంది. దీంతోనలుగురు డాక్టర్లు డిప్యుటేషన్‌పై వచ్చి పనులు చేస్తున్నారు.

### అశ్వారావుపేట పీహెచ్‌సీలో...

అశ్వారావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్లు కొరత చాలా ఉంది. 12 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా ఆరుగురు మాత్రమే ఉన్నారు. వీరిలో ముగ్గురు రెగ్యులర్, మరో ముగ్గురు డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. ఆర్తో డాక్టర్ ఆంధ్రా నుంచి వస్తున్నారు. వారానికి రెండు, మూడు రోజులు మాత్రమే వస్తారు. సీహెచ్‌సీలో రోజుకు ఇద్దరు డాక్టర్లు మాత్రమే డ్యూటీలో ఉంటున్నారు. 12 మందిలో ఆరులు అశ్వారావుపేటలో పోస్టింగ్ తీసుకొన వురే చోట డిప్యుటేషన్ మీద వేరే చోట జాబ్ చేస్తున్నారు. పది మంది స్టాఫ్ నర్సులకు గాను ఆరుగురు మాత్రమే ఉన్నారు.

### - అన్నపురెడ్డిపల్లి మండలంలో...

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని యర్రగుంట పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉన్నారు. అయితే ఒక డాక్టర్ తన్మయి డిప్యుటేషన్‌పై వెళ్లిపోయారు. పీహెచ్‌సీలో మొత్తం 18 మంది సిబ్బంది ఉన్నారు. స్టాఫ్‌నర్సు పోస్టు ఖాళీగా ఉంది. హాస్పిటల్ ప్రాంగణంలోనే వాటర్‌ట్యాంకు ఉన్నా కానీ నీటి కొరత ఎక్కువగానే ఉండటమే ఇక్కడ ప్రధాన సమస్య.

### పినపాక మండలంలో...

పినపాక మండలంలోని ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు నియామకం అయినప్పటికీ పక్క మండలం అయిన కరకగూడెం పీహెచ్‌సీలో వైద్యులు లేని కారణంగా ఒకరిని డిప్యుటేషన్‌పై నియమించారు. దీంతో ఆస్పత్రిలో రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించడం కష్టంగా మారుతోంది. స్టాఫ్ నర్సు పోస్టులతో పాటు సిబ్బంది కొరత కూడా ఉంది. మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. ఆస్పత్రి ఆవరణ కూడా అస్తవ్యస్తంగా ఉంది.

### కరకగూడెం పీహెచ్‌సీలో...

కరకగూడెం ప్రాథమిక వైద్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటుంది. ఇద్దరు వైద్యుల పోస్టులకు గాను ప్రస్తుతం ఒక్కరే ఉన్నారు. ఆస్పత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయి. ఓపీ సేవలు చూసుకొని వైద్య శిబిరాలు నిర్వహించినప్పుడు వైద్యుడు లేకపోవడంతో రోగులు గంటల కొద్ది నిరీక్షించాల్సి వస్తోంది.



























### - చంద్రుగొండ పీహెచ్‌సీలో...

చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఒక డాక్టర్ మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరత కూడా ఉంది. ఆస్పత్రిలో రోజువారి ఓపీ సుమారు 150 నుంచి 200 వరకు వైద్య సేవల కోసం వస్తుంటారు. ఒకేఒక డాక్టర్ ఉండటంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదు. స్వీపర్ గత కొన్ని నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందడంతో ఆ పోస్టు కూడా ఖాళీగానే ఉంది. ఉన్న ఒక డాక్టర్ కూడా ఫీల్డ్‌పై వెళ్తే ఆస్పత్రికి వచ్చిన రోగులు డాక్టర్ కోసం పడిగాపులు పడాల్సి వస్తుంది.

### - దుమ్ముగూడెం పీహెచ్‌సీలో...

దుమ్ముగూడెం మండలం పీహెచ్‌సీలో 24 గంటల ఆస్పత్రి ఇద్దరు డాకర్ పోస్టులకు గాను ఒక్కరే ఉన్నారు. ఓపీ సేవలు చూసుకొని హెల్త్ క్యాంపు లకు వెళ్లే సమయంలో ఆస్పత్రి వద్ద మరో డాక్టర్ లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఓపీ సేవలు చూసుకొని హెల్త్ క్యాంపులకు వెళ్లే సమయంలో ఆస్పత్రి వద్ద మరో వైద్యులు లేకపోవడంతో రోగులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఐదుగురు స్టాఫ్ నర్సు పోస్టులకు ఇద్దరు ఉన్నారు.

### దమ్మపేట పీహెచ్‌సీలో...

దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల ఆస్పత్రి అయినా కానీ ఇద్దరు డాక్టర్లకు ఒక్కరే ఉన్నారు. నలుగురు స్టాఫ్ నర్సులకు ఒక్కరే ఉన్నారు. ఏఎన్ఎంలతో డ్యూటీ చేపిస్తున్నారు. హెచ్‌ఏ పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయి. డాక్టర్ ఉండటానికి క్వార్టర్లు కావాలి, ఇది నిర్మించడానికి నాలుగు ఎకరాల స్థలం ఉంది. కానీ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు.

### చర్ల మండలంలో..

చర్ల మండలంలో రెండు ప్రాథమిక వైద్య శాలలు ఉన్నాయి. ఒకటి సత్యనారాయణపురం, మరొకటి కొయ్యూరులో ఉంది. ఈ రెండు హాస్పిటల్స్‌లో నలుగురు వైద్యులు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్కరే ఉన్నారు. చర్ల మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో గైనకాలజిస్టు, మత్తు డాక్టర్, పిడియాట్రిషన్ జనరల్ మెడిసిన్ డాక్టర్లు ఉండాలి. కానీ ఒక్కరు కూడా లేరు. కేవలం ఎంబీబీఎస్ డాక్టర్లు ఇద్దరు, డెంటిస్టులు ఉన్నారు. వారు కూడా డిప్యుటేషన్‌పై వచ్చారు. స్టాఫ్‌నర్సు 14 రెగ్యులర్ పోస్టులకు గాను నలుగురు మాత్రమే ఉన్నారు.

### ములకలపల్లి మండలంలో...

ములకలపల్లి మండలంలోని మంగపేట పీహెచ్‌సీ పరిధిలో మొత్తం 107 గ్రామాలు, 20 పంచాయతీలు ఉన్నాయి. సుమారు 33 వేల మంది జనాభా కలిగి ఉన్నారు. ఇద్దరు వైద్యులకు ఒక్కరే డాక్టర్ ఉన్నారు. నలుగురు స్టాఫ్ నర్సులకు గాను ఇద్దరు మాత్రమే ఉన్నారు. 9 సబ్ సెంటర్లలో నాలుగు సబ్ సెంటర్లు, తిమ్మంపేట, కమలాపురం, కొత్తగంగారం, పొగళ్లపల్లి సెకండ్ ఏఎన్ఎంలతో నడుస్తున్నాయి. ప్రస్తుతం సీజన్ స్టార్ట్ కావడంతో రోజుకు వంద మంది రోగులు ఆస్పత్రికి వస్తున్నారు.

### జూలూరుపాడు మండలంలో...

జూలూరుపాడు మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సరిపడా మందులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మారిస్తే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ప్రజలు చెప్తున్నారు. ఇద్దరు డాక్టర్లకు గాను కేవలంఒక్కరు మాత్రమే ఉన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. రోజుకు 200 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారు. సరిపడా సిబ్బంది లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.




## సన్మానోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :*



మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై వచ్చిన ఎం.సత్యప్రకాష్‌తో పాటు పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఎండీ.కుర్షిద్‌అహ్మద్, రికార్డ్ అసిస్టెంట్‌లు జి.విజయకుమారి, జి.లక్ష్మి, ఆఫీస్ సూపరింటెండెంట్ వి.వసంతలు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కళాశాల లెక్చరర్ల ఆధ్వర్యంలో గురువారం స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 22ను గెజిట్ చేయాలి

**- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :*



సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 22ను గెజిట్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలోని గనులు, డిపార్టుమెంట్లలో కాంట్రాక్టు కార్మికులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి 6నెలలు గడిచిపోయినా కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై నిర్ణయం తీసుకోలేదన్నారు. కోల్‌బెల్ట్ ఏరియా మంత్రులు, ఎమ్మెల్యేలకు కాంట్రాక్టు కార్మికుల స్థితిగతులపై వినతిపత్రాలు కూడా అందజేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ చిత్తశుద్ధిలేని కాంగ్రెస్‌ప్రభుత్వం జీవో నెంబర్ 22ను కోల్డ్ స్టోరేజీలో పడేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బ్రాంచి నాయకులు వి.జానయ్య, ఆర్.ప్రసాద్, రవి, పాష, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డంప్‌యార్డుల్లోనే చెత్తను వేయాలి

**- సీపీఐ మండల నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :*

రోడ్లపక్కన చెత్తను వేయడం వలన దుర్వాసన వెలువడుతుందని, డంప్‌యార్డుల్లోనే చెత్తను వేయాలని సీపీఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్‌లు అన్నారు. వారు గురువారం మణుగూరు నుంచి పినపాక వెళ్లే ప్రధాన రహదారి పక్కన సీఎస్‌పీ కాటా సమీపంలో పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మణుగూరు మున్సిపాలిటీ, గ్రాపంచాయతీల ఆధ్వర్యంలో సేకరించిన చెత్తను ట్రాక్టర్లతో తీసుకువచ్చి పారబోస్తున్నారని అన్నారు. ఇష్టం వచ్చినట్లు రోడ్డుపక్కనే చెత్తను వేయడం వలన కుళ్లిపోయి దుర్వాసన వస్తుందన్నారు. చెత్తను ట్రాక్టర్ల ద్వారా తీసుకువెళ్లి డంప్‌యార్డుల్లోనే వేయాలని, రోడ్లవెంట పోస్తే ఊరుకోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాయం

**- ఆశ్రమ పాఠశాలల్లో తెలుగు, హిందీ, పీఈటీలను అప్‌గ్రేడ్ చేయాలని వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :*

రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిశారు. ఐటీడీఏ గిరిజన సంక్షేమశాఖ పరిధిలో పలు ఆశ్రమపాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న తెలుగు-2, హిందీ-2, పీఈటీలు రాష్ట్ర వ్యాప్తంగా 378మందిని అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



**- కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటుచేయాలి**

పినపాక నియోజకవర్గంలోని కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల్లో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. కొత్తగా ఏర్పాటుచేసిన మండలాలు పూర్తిగా ఏజెన్సీ గిరిజన ప్రాంతాలని, ఇక్కడ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలకు చెందిన నిరుపేదలని, పదవ తరగతి తర్వాత పైచదువులు కొనసాగించేందుకు సుదూరప్రాంతాల కు వెళ్లేందుకు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక అనేక మంది విద్యార్థులు చదువు మానేస్తున్నారని, విద్యార్థుల పైచదువుల కోసం కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల్లో ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలని సీఎంను కోరినట్లు ఆయన తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలి

**- మున్సిపాలిటీ, పంచాయతీల వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆందోళన**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :*



మండలంలోని గ్రామపంచాయతీల్లో, మణుగూరు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయా పంచాయతీ సెక్రెటరీలకు, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాపాలన చేస్తున్నామంటూ గొప్పలుచెప్పే కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికివదిలేసిందన్నారు. అన్ని పంచాయతీలలో సమస్యలు పట్టించుకునేవారే లేరని ఎక్కడిచెత్త అక్కడే, వీధిలైట్లు వెలిగే పరిస్థితి లేదన్నారు. మంచినీరు కలుషితమై ప్రజలు రోగాలబారిన పడుతున్నారని, విషజ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు. మణుగూరు మున్సిపాలిటీలో సమస్యలు తాండవిస్తున్నాయని, కనీసం పారిశుద్ధ్యపనులు కూడా మెరుగుపరిచే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీలకు నిధులు మంజూరుచేసి నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పోశం నర్సింహారావు, దొండేటి మోహన్‌రావు, చెన్నకేశవులు, రామిరెడ్డి, పప్పుల ప్రసాద్, బేతమల్ల సుందర్, బుచ్చి రాములు, విష్ణు, సూర్యం, ప్రవీణ్, ప్రేమ్‌కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సాహక నగదు పురస్కారం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో సీనియర్ ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న సీహెచ్.బొర్రయ్య కుమారుడు సీహెచ్.విజయ్‌కి ఉన్నతచదువులకు గాను ప్రోత్సాహక నగదు పురస్కారం రూ.1.48లక్షల చెక్కును ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. అనంతరం ఏరియా జీఎం మాట్లాడుతూ.. సీహెచ్ విజయ్ ఐఐఎం కాశీపూర్ నందు ఎంబీఏ(ఎనాలటిక్స్) మొదటి సంవత్సరం చదువుతున్న సందర్భంగా సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రోత్సాహక నగదు పురస్కారం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, ఎస్.రమేష్, కె.వెంకట్రావు, మదన్‌నాయక్, సింగు శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, పాబుద్దీన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో పల్లెలు కన్నీరు పెడుతున్నాయి

**కార్యదర్శులకు వినతి పత్రం**

*కరకగూడెం,ప్రభాతవార్త*



కరకగూడెం మండల వ్యాప్తంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ 7 నెలలపాలనలో గ్రామాలు,పట్టణాల్లో ప్రజాపాలన పడకేసిందని నాడు గ్రామాల అభివృద్ధి ముఖ్యమని కేసీఆర్,పల్లె,పట్టణ ప్రగతి కార్యక్రమాల చేపట్టారన్నారు.ప్రజాపాలన పేరుతో అభివృద్ధిని గాలికి వదిలిందని మండలంలో ఎక్కడి చెత్త అక్కడేపేరుకు పోయిందన్నారు.వర్షాలు ఎడతెరిపిలేకుండా కురుస్తున్నా బ్లీచింగ్ చేసినపాపాన పోలేదన్నారు.ప్రజలు సీజనల్ వ్యాధులతో భదపడుతున్నా పట్టించుకునే నాదులు కరువయ్యారని పేర్కొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి సీఎం క్షమాపణ చెప్పాలి

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**- మణుగూరులో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :*



మాజీ మంత్రి, మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మణుగూరు పట్టణంలో గురువారం బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ.. శాసనసభలో మహిళా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి బేషరతుగా సబితాఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిఎడల భవిష్యత్తులో ఉధృతంగా పోరాటాలు చేస్తామని రేగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురసమస్యలపై బీఆర్ఎస్ ఆందోళన

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): ఇల్లెందు పురపాలకం పరిధిలోని వార్డులలో పారిశుద్ధ్య పనులు అధ్వాన్నంగా మారాయని వెంటనే పారిశుద్ధ్య పనులను నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బాణోతు హరిప్రియనాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక జగదాంబ సెంటర్ వద్ద రాస్తారోకో చేపట్టి అనంతరం పురపాలక కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇల్లెందును స్వచ్ఛ



పురపాలకంగా తీర్చిదిద్దామని రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పురపాలకంగా ఎంపికైన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం వార్డులలో పారిశుద్ధ్య పనుల్లో జాప్యం జరుగుతుందని, డ్రైనేజీలను శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి పురపాలికల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారన్నారు. ప్రస్తుత పాలకులు పురపాలికల అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని వెంటనే పురపాలకంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్, మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, కౌన్సిలర్లు తోట లలితశారద, సిలివేరు అనిత, సంద బిందు, వాంకుడోతు తార, పాబోలు స్వాతి, కటకం పద్మావతి, కడకంచి పద్మ, జేకే.శ్రీను, సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, కడకంచి వీరస్వామి, గిన్నారపు రాజేశ్, నెమలి ధనలక్ష్మి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం



గుండాల, (ప్రభాతవార్త): ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని వాడవాడలా, గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని ఏజేటీఎఫ్ జాతీయ కన్వీనర్ ఎం. సత్యం, పిలుపునిచ్చారు. గురువారం గుండాల మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాలు, రాజకీయ పార్టీల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలందరూ పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆగష్టు 9వ తేదీన గుండాలలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని ఆదివాసీల ఐక్యతను చాటుకోవాలన్నారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగుదామన్నారు. ఆదివాసీల హక్కుల అమలుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈసి దోర, ఈసం పాపారావు, గుంపుడి వెంకటేశ్వర్లు, కృష్ణ, పుణ్యం శ్రీనివాస్, నరసింహారావు, చింత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం నేపథ్యంలో పనులను బాధ్యతగా చేపట్టాలి



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త): వర్షా కాలం నేపథ్యంలో ఇల్లెందు పురపాలకం పరిధిలో అధికారులు, సిబ్బంది పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహించకుండా బాధ్యతగా చేపట్టాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం పురపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్న తరుణంలో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య వాహనాల్లోనే చెత్తను తరలించేలా చూడాలని బయట చెత్తవేయకుండా వార్డులలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యాదగిరి, మేనేజర్ అంకుశ్‌షావలి, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, జవాన్లు, కౌన్సిలర్లు ఆజాం, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

కామేపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం తాళ్ళగూడెం వద్ద గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రామకృష్ణాపురంకు చెందిన చీనేష్ అనే యువకుడు బైక్ పై వెలుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది.ఈ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైయ్యాయి.గాయపడిన యువకుడిని స్థానికులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి కేసును విచారిస్తున్నారు.

## రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు ఇవ్వాలి....



కామేపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6గ్యారంటీలు అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్వీ రాకేష్, గుగులోత్ తేజనాయక్‌లు మాట్లాడుతూ... కొత్తరేషన్ కార్డులు, పెన్షన్లు, ఇల్లు, ఇళ్ళ స్థలాలు తదితర అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాలకు ఎదురుచూస్తున్నారని కేసీఆర్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ పాలన వచ్చినా కూడా 7నెలలు పూర్తి అయిన వాగ్దానాలు అమలుకు ఇంకా కార్యరూపం దాల్చలేదని ఆయన అన్నారు.మేనిఫెస్టో ఇచ్చిన విధంగా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే చేస్తారని ఆశపడ్డారని, పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వ తస్కారం వలన పేదలు ఆందోళనలో ఉన్నారని ఆయన అన్నారు.తక్షణమే రేషన్ కార్డులు, ఇల్లు, ఇండ్లస్థలాలు, ఆసరా పింఛన్లు గిరిజనులకు, గిరిజనేతరులకు పోడు పట్టాలు, ధరణి, విద్యా, వైద్యం తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌లో తెలిపారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి పేదలకు 6గ్యారంటీల అమలు చేయకుంటే ఈ నెల 8న కలెక్టరేట్ ముందు ఈ నెల 21న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఎర్రన్న, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం...



కామేపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): ఎస్సీ వర్గీకరణపై తీర్పును స్వాగతిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, మామిడాల మోహన్‌రావులు గురువారం తెలిపారు.30ఏళ్ళ పోరాటం నేటికి సాకారమైందని పేర్కొన్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.మాదిగల చిరకాల పోరాటానికి ఫలితం దక్కిందని తెలిపారు.సుప్రీం తీర్పును యధాతథంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని వారు వ్యాఖ్యానించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## లక్ష్యాన్ని మించి ఉత్పత్తిని సాధించిన ఇల్లెందు ఏరియా

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):



సింగరేణి ఇల్లెందు ఏరియా సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని మించి 133 శాతంతో అగ్రగామిగా నిలిచిందని ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో జులై ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను తెలియజేశారు. ఇల్లెందు ఏరియాకు 2.59 లక్షల టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించగా 3.41 లక్షల టన్నులను ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. ఉత్పత్తితో పాటు రవాణాలోను 3.02 లక్షల టన్నుల బొగ్గును బట్వాడా చేశామన్నారు. జులై మాసంలో 10రేకుల బొగ్గును రవాణా చేసినట్లు పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా ప్రమాద బీమాపై అవగాహన కల్పించి బ్యాంకు అకౌంట్లను తెరిపించామన్నారు. అధికారులు, ఉద్యోగులు, కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఇల్లెందు ఏరియాలో సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులను, వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, గిరిధర్‌రావు, డీవైజీఎం పర్సనల్ జీవి.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తే సంస్థ లక్ష్యం



ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త): సింగరేణి యాజమాన్యం రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యంగా ముందుకు సాగుతుందని సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే ఉపరితలగని ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గనిలో ఉద్యోగులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పని ప్రదేశాలలో అధికారులు సూచించిన రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటించి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. యంత్రాల పనిగంటలను పెంచాలని ఏరియా నిర్దేశించిన లక్ష్యంను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఉద్యోగులు విధులకు వచ్చే వెళ్లే సమయంలో సైతం జాగ్రత్తలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పూర్ణ చందర్‌రావు, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్, గని గుర్తింపు సంఘం ఫిట్ సంజీవచారి, ప్రాతినిధ్య సంఘం ఫిట్ కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ అనారోగ్యంతో మృతి

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):



ఇల్లెందు పురపాలకం కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బచ్చల వెంకన్న అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మృతుడి నివాసానికి వెళ్లి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి అంత్యక్రియల నిమిత్తం రూ.20వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంకెపాక నవీన్, మేనేజర్ అంకుశ్‌షావలి, జూనియర్ అసిస్టెంట్ సుధీర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల నిరసన





దమ్మపేట, ఆగస్టు 1 (ప్రభాతవార్త): బిఆర్ఎస్ పార్టీ మహిళ ఎమ్మెల్యే సబిత ఇంద్రరెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దమ్మపేటలో బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ మేరకు మండలపల్లి ప్రధాన సెంటర్‌లో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. బిఆర్ఎస్ మహిళ శాసనసభ్యులను అగౌరవపరిచేలా మాట్లాడిన ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానిక ఎంపిడిఓకు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరరావు, దొడ్డా రమేష్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సోయం వీరభద్రం, అంకత ఉమామహేశ్వరరావు, రావుల శ్రీనివాసరావు, చీకటి రామయ్య, కాకలకుంట రవి, ఉయ్యాల వెంకటేశ్వర్రావు, తోట రాజు, పాశం ప్రసాద్, అబ్దుల్‌జిన్నా, బుడే, రావూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## యస్సీ వర్గీకరణ పట్ల హర్షం

దమ్మపేట రూరల్ ,ఆగస్టు 1 (ప్రభాతవార్త) : గత కొన్నేళ్ళుగా యం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్న యస్సీ వర్గీకరణ పోరాటానికి చివరికి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో తెరపడినట్లైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన యస్సీ వర్గీకరణ బిల్లు పట్ల టి.యం.ఆర్.పి.యస్. రాష్ట్ర నాయకులు తీరువీదుల జేమ్స్ హర్షం వ్యక్తం చేశారు. యస్సీ లో ఉన్న దాదాపుగా 59 వర్గాలకు ఈ వర్గీకరణ బిల్లు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాల యస్సీ ప్రజలకు చట్టసభలలో గాని, లేదా ఉద్యోగ అవకాశాలలో గానీ సమన్యాయం దక్కడం పట్ల సంబరాలు జరుపుకోవాలని జేమ్స్ కోరారు. యస్సీ, యస్టీ ల ఉపవర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూనే , ఇప్పటికే జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్‌లలో వర్గీకరణ అమలు జరిగేలా ఆర్డినెన్స్ తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షించదగిన విషయం అన్నారు.

## కార్మికులకు అండగా ఏఐటియుసి



దమ్మపేట రూరల్ ,ఆగస్టు 1 (ప్రభాతవార్త) : అసంఘటిత కార్మిక రంగాలలో శ్రమిస్తున్న వివిధ విభాగాల కార్మికులకు అన్ని వేళలా ఏఐటియుసి అండగా ఉంటుందని జిల్లా ప్రధానకార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. గురువారం సున్నం వినోద్ అధ్యక్షతన నిర్వహించిన పెయింటింగ్ కార్మికుల సమావేశంలో జిల్లా కార్మికశాఖ అధికారి ఎం.డి.షర్ఫుద్దీన్ మాట్లాడుతూ ప్రతి కార్మికునికి రాష్ట్ర భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ద్వారా అందించే సంక్షేమ ఫలాలను పొందాలని కోరారు. అనుకోకుండా వృత్తిరీత్యా ఏదేని ప్రమాదం జరిగినప్పుడు కుటుంబానికి భరోసా కల్పించడం అంటే ప్రభుత్వం ద్వారా అందించే ఫలాలను కుటుంబానికి అందేలా చేయడమే కదా అన్నారు. దీనిలో ఈ శ్రమ్ కార్డు ప్రతి కార్మికుడి కలిగిఉండి , దానిని ఆన్‌లైన్ ద్వారా కార్మికశాఖ అధికారులకు అందించినట్లైతే కార్మికుడి పేరుతో ఓ నంబర్ రిజిస్ట్రేషన్ అవుతుందన్నారు. దీని వలన కార్మికుడి కూతురు వివాహానికి 30 వేల రూపాయలు, తర్వాత డెలివరీ ఖర్చులకు మరొక 30వేల రూపాయల అందిస్తారని తెలిపారు. ప్రమాద వశాత్తు కార్మికుడు మృతి చెందినట్లైతే ఆ కుటుంబసభ్యులకు 6 లక్షల 30 వేల రూపాయలు సంక్షేమబోర్డు ద్వారా అందిస్తామన్నారు.ప్రతి కార్మికుడు ఈ శ్రమ్ కార్డు తో పాటుగా లేబర్ ఇన్సూరెన్స్ కూడా పొందాలని అన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా పోరాడితేనే చట్టాలను అమలుచేసుకోగలమన్నారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెల్లుల మల్లిఖార్జున్, యూసఫ్ రాజు, కోకిలంపాటి నద్ది సత్యనారాయణ, మాధవరావు, కోటి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం

దమ్మపేట రూరల్ ,ఆగస్టు 1 (ప్రభాతవార్త) : ఆర్లపెంట గ్రామంలో పాఠశాల విద్యార్థి తోలెం వరుణ్ మృతి పట్ల సహకారం సంఘం చైర్మన్ ఎల్లిన రాఘవరావు, రావు గంగాధర రావు, యరగొర్ల రాధాకృష్ణ తీవ్ర సంతాపం వెలిబుచ్చుతూ బాలుని కుటుంబ సభ్యులకు గురువారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.వైస్ సర్పంచ్ తోలెం మల్లేష్ కుమారుడు ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటూ ప్రమాదవశాత్తు సీతారామ కల్వర్టులో పడి మృతి చెందిన ఘటన తెలుసుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, ఆత్మాకమిటీ మాజీ చైర్మన్ కెవి సత్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావు గంగాధరరావు,సొసైటీ డైరెక్టర్ బొల్లికొండ నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ నాయకులు బడే,వంకా బాబూరావు,తాండ్ర ముత్యాలరావు,తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి మేనేజర్‌కు ఘన సత్కారం



దమ్మపేట, ఆగస్టు 1 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేటలో గల గిరిజన సహకార సంఘ బ్రాంచి మేనేజర్ సుగ్గల నర్సింహారావుకు ఉద్యోగులు ఘనంగా సత్కార సభ నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా జిసిసి మేనేజర్‌గా పనిచేసిన ఆయన ప్రభుత్వం నిర్వహించిన ఇటీవల బదిలీల్లో భాగంగా ఆయన బదిలీ కాబడ్డారు. ఈ సందర్భంగా ఆయనను తోటి ఉద్యోగులు, రైతు సంఘ నాయకులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. దమ్మపేట జిసిసి మేనేజర్‌గా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. మండలంలో రైతులకు ఉపయోగ పడే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తదితర సేవలకు గాను ఆయన రైతుల నుండి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వర్రావు, సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు తక్షణం అమలు చేయాలి




అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 1 (ప్రభాతవార్త): ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా మండల కమిటీ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రం అశ్వారావుపేటలో అరుణోదయ కళా బృందం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు తదితర సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు ఎదురుచూస్తున్నారని కెసిఆర్ ఊరించి ఉబి ్బంచిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పేదలకు అందక ఎవరో ఒకరు, ఇద్దరికి లభించాయన్నారు. అలాగే కొత్త రేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు లేవని కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడ నెలలు పూర్తి కావస్తుందని ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కనిపిస్తుందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థుల, యువజనుల, మహిళల ఇలా అన్ని వర్గాల ప్రజల సమస్యలు అనేక ఉన్నాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం అర్హులకు గృహాలు, పింఛన్లు ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులు రూ.12వేల జీవన భృతి వెంటనే అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని కోరారు. నిరుపేదలకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, గృహ నిర్మాణానికి రూ.10లక్షలు, ప్రభుత్వ వాగ్దానం మేరకు పింఛన్లు పెంచి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాడిస లక్ష్మణరావు, కుంజా అర్జున్, కంగాల భూలక్ష్మి, కంగాల కన్నయ్య, జోడె వసంతం, సోయం రమాదేవి, గంగాదేవి, సీతామహాలక్ష్మి, రాములమ్మ, జక్కుల శ్రీను, జోగారావు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



దమ్మపేట, ఆగస్టు 1 (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాస్‌లైన్ ప్రజపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అమర్లపూడి రాము మాట్లాడుతూ రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు తదితర సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు ఎదురుచూస్తున్నారని కెసిఆర్ ఊరించి ఉబి ్బంచిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పేదలకు అందక ఎవరో ఒకరు, ఇద్దరికి లభించాయన్నారు. అలాగే కొత్త రేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు లేవని కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడ నెలలు పూర్తి కావస్తుందని ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కనిపిస్తుందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థుల, యువజనుల, మహిళల ఇలా అన్ని వర్గాల ప్రజల సమస్యలు అనేక ఉన్నాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం అర్హులకు గృహాలు, పింఛన్లు ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులు రూ.12వేల జీవన భృతి వెంటనే అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోడెం దుర్గమ్మ, బండి ఆదినారాయణ, కీసరి వెంకటేష్, పందూరి వీరబాబు, వాడే గిరి, సోయం శ్రీను, నాగేష్, ఊకె మహేష్, వినోద్, నాగరాజు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పేటలో అందుబాటులో వరద రక్షణ సామగ్రి



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 1 (ప్రభాతవార్త): అశ్వారావుపేటలో వరద రక్షణ సామగ్రిని ఉన్నతాధికారులు అందుబాటులో ఉంచారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని గుమ్మడవల్లి పెదవాగు ప్రాజెక్టు గండి పడి వరద పోటెత్తిన క్రమంలో వరదలో 41 మంది ఇరుక్కున్నారు. వీరిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజుల స్వీయ పర్యవేక్షణలో హెలికాప్టర్ సహాయంతో కాపాడిన సంగతి తెలిసిందే. అయితే భవిష్యత్‌లో వరదలు సంభవిస్తే వరద సహాయక చర్యలు నిమిత్తం కలెక్టర్ జితేష్ వి పాటిల్ వరద సహాయక చర్యల్లో భాగంగా లైఫ్ జాకెట్‌లు 10, లైఫ్ బోయ్‌లు 10, 25 మీటర్‌ల పొడవు గల రోప్ తదితర రక్షణ సామగ్రిని నియోజకవర్గ కేంద్రానికి సరఫరా చేశారు. ఇవి అశ్వారావుపేట తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తహశీల్దార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

దమ్మపేట, ఆగస్టు 1 (ప్రభాతవార్త): నిరుపేద కుటుంబానికి తెలంగాణ ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయం చేశారు. మండల పరిధిలోని జమేదారుబంజర గ్రామానికి చెందిన బొర్రా సిద్దు, బొర్రా చందు అనే అన్నదమ్ములు ఇటీవల పిడుగుపాటుకు గురై మరణించారు. వారి మృతి వార్త తెలుసుకున్న వెంకటేశ్వరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కుంజ సూరిబాబు, తంగేళ్ళ విశ్వనాద్, సింగరాజు, కణితి లక్ష్మణరావు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికులకే వినియోగించాలి

**కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త :**

భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు ఏసిన వెల్ఫేర్ బోర్డును, నిదులను కార్మికులకే వినియోగించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) మండల కార్యదర్శి శేనగ రాంబాబు గురువారం డిమాండ్ చేశారు. బిల్లింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు కేతోత్ రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.... బిల్డింగ్ వర్కర్స్ కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం నిధులు పెంచకుండా కేటాయించిన నిదులను సక్రమంగా వినియోగించలేదన్నారు. కార్మికుల సంక్షేమం కోసం వినియోగిస్తున్నదని



ఆరోపించారు. వీటితో పాటుగా కార్మికుల నుంచి వచ్చిన క్లైయిమ్స్‌ను సకాలంలో వినియోగించకుండా నిదులు దుర్వినియోగం చేస్తూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని తెలిపారు. కాలం వెళ్ళదీస్తూ తాత్సారం చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదంలో చనిపోయిన వారికి మాత్రమే క్లైమ్స్ స్తూ ఆన్ సీజన్‌లో పని దొరకని కాలంలో అందించవలసిన సగం కూలీని విస్మరిస్తున్నదని పేర్కొన్నారు. సంక్షేమ బోర్డు నుంచి పని కల్పించాల్సిన బాధ్యత నుండి తప్పించుకుంటున్నదన్నారు. సంక్షేమ బోర్డు పరిధిని పెంచి నిదులను కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలంగాణ ప్రభుత్వంను రాంబాబు విమర్శించారు. సంక్షేమ బోర్డు అమలు నిదుల కేటాయింపులకై బిల్డింగ్ వర్కర్స్ ఉద్యమించాలని రాంబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర, బిల్డింగ్ వర్కర్స్ గజ్జల శ్రీను, ఆదరణ ఉపేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పారిశుద్ధ్య పనులను వేగవంతంగా నిర్వహించండి



**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చేయాలని మండల బీఆర్ఎస్ నాయకుల బృందం డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో జి.రవీందర్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావులు మాట్లాడుతూ... తెలంగాణలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడిచినప్పటికి నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నదని గ్రామాలలో వీధులు మొత్తం మురికి కుప్పలు తలపిస్తున్నాయని కనీసం మురికి గుంటల వద్ద బ్లీచింగ్ చల్లే నాధుడు కూడా కరువైపోయాడని వాపోయారు. వర్షాకాల సీజన్ కావడం ముఖ్యంగా గ్రామాలలో దోమలు, ఈగలతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని, మంచినీటి బావులలో బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు కలుషితమైన నీటిని తాగవలసి వస్తుందన్నారు. గ్రామాలలో వీది దీపాలు వెలిగే పరిస్థితి లేదని, ఇదేంటి అని గ్రామ పంచాయితీ వర్కర్స్‌ను అడిగితే మాకే ఇప్పటివరకు సరైన జీతం లేదని వాపోతున్నారని తెలిపారు. ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి గ్రామాలలో పేరుకుపోయిన చెత్తా చెదారం తదితర సమస్యలను పరిష్కరించి వెంటనే గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మూడ్ కృష్ణప్రసాద్, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, జెల్లి రాములు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, మేదర శ్రీనివాస్, చిప్పలపల్లి పుల్లయ్య, ఆదూరి ప్రసాద్, పుచ్చకాయల ఉదయ్‌కిరణ్, మంచాల వెంకన్న, మంద కన్నయ్య, కామ వెంకన్న, మేదర మహేష్, ముపాళ్ళ రాము, బుయ్యని వినయ్, బోలెదులా రఘు, అజ్మీరా శంకర్, గంట సంపత్, దేవండ్ల కృష్ణయ్య, సుంకర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

**పినపాక, ఆగస్టు 01 ప్రభాతవార్త**

అక్రమంగా నాటుసారా తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. ఎక్సైజ్ సిఐ రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు హెచ్ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనంపై అనుమానస్పదంగా రావడం గమనించి వారిని తనిఖీ చేశారు. వారివద్ద 4.5 లీటర్ల అక్రమంగా తరలిస్తున్న నాటుసారా గుర్తించి వారిని విచారించగా టేకులగూడెం గ్రామానికి చెందిన దిర్దో రాంబాబు, దిర్దో సురేష్‌లుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నాటుసారా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయనున్నట్లు సిఐ తెలిపారు. నాటుసారా తయారు చేసినా, విక్రయించినా, నాటు సారా తయారికి ఉపయోగించే బెల్లం, పట్టిక అమ్మినా, సరఫరా చేసినా అలాంటి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోనున్నట్టు హెచ్చరించారు. కానిస్టేబుల్ అంజనేయులు, సతీష్, ప్రసన్న కుమార్‌లు పాల్గొన్నారు.

## నూతన సూపర్‌వైజర్లకు సెక్టార్లు కేటాయింపు...



**కారేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

కారేపల్లి మండలం నుంచి బదిలీ మీద వెళ్ళిన అంగన్వాడీ సూపర్‌వైజర్ల స్దానంలో కొత్త సూపర్‌వైజర్లు బదిలీపై వచ్చారని ఐసీడీఎస్ ప్రాజెక్టు కామేపల్లి సీడీపీవో దయామణి గురువారం తెలిపారు. కారేపల్లి మండలం కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.... బదిలీపై వచ్చిన కొత్త సూపర్‌వైజర్లకు సెక్టార్లు కేటాయించడం జరిగిందన్నారు. విశ్వనాథపల్లి సెక్టార్ జి రాధమ్మ, గాంధీనగర్ సెక్టార్ టీ గీతాబాయి, చీమలపాడు సెక్టార్ ఎం రమణ, గేట్ కారేపల్లి సెక్టార్ పి దేవేంద్రమ్మలకు కేటాయించడం జరిగిందని సీడీపీవో తెలిపారు.

## పోగొట్టుకున్న పర్సు తిరిగి అందజేత



**కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త :**

ఇల్లందు పట్టణం కాకతీయ నగర్‌కు చెందిన పూణెం సందీప్ గురువారం ఉదయం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో తన పర్సు కోనుకున్నాడు. అదే సమమంలో బ్లూ కోర్టు విధులు నిర్వహిస్తున్న శకంర్ కానిస్టేబుల్ చూశాడు. ఆ పర్సులో ఉన్న ఐడీ కార్డుల ఆధారంగా పూణెం సందీప్‌ను పిలిపించి అతని పర్సును అందులో ఉన్న రూ. 4,500లు నగదు ఐడీ కార్డులను సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐ ఎన్ రాజారావుల చేతుల మీదుగా అందజేశారు.

## గ్యారంటీల అమలుకు మాస్ లైన్ ధర్నా

**కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6గ్యారంటీలు అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ గురువారం ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి తహాశీల్దార్ ఎస్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మాస్ లైన్ నాయకులు గుమ్మడి సందీప్, గుగులోత్ తేజనాయక్, ఎన్వీ రాకేష్‌లు మాట్లాడుతూ... కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇల్లు, ఇళ్ళ స్థలాలు తదితర అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజలు ఎదురుచూస్తున్నారని , ఆ సమస్యలు వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు 6గ్యారంటీలు అమలు చేయకుంటే ఈ నెల 8న కలెక్టరేట్ ముందు ఈ నెల 21న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి, స్వర్ణపాక అనసూర్య, ఎర్రన్న, రాము, ప్రసాద్, అశోక్, కృష్ణ, సుబ్బయ్య, రామారావు, కిరన్ తదితరులు పాల్గొన్నారు.

## పొలంలోకి దూసుకువెళ్ళిన బస్సు

**కారేపలి, ఆగస్టు 1, ప్రభాతవార్త :**




ఎదురుగా వెలుతున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి హై స్పీడ్‌గా వెలుతున్న బస్సు పొలాల్లోకి దూసుకు వెళ్ళిన సంఘటన గురువారం కారేలప్లి మండలంలో చోటు చేసుకుంది. ప్రయాణీకుల, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... మండలంలోని మాదారం నుండి ఖమ్మం వెళ్ళే బస్సు రావోజితండా సమీపంలో ముందు వెలుతున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి పొలంలోకి దూసుకు వెళ్ళింది. ఒక్కసారిగా బస్సు పొలంలోకి దూసుకువెళ్ళడంతో బస్సులోని ప్రయాణీకులు భయభ్రాంతులకు గురి అయ్యారు. ప్రమాదానికి కారణం డ్రైవర్ హై స్పఈడ్ అని ప్రయాణీకులు తెలిపారు. ఈ ప్రమాదం తృటిలో తప్పడంతో ఎవ్వరికి ఏలాంటి ప్రమాదం జరగలేదు.

## సైదులుకు కాంగ్రెస్ నాయకుల నివాళి

**కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త :**



కారేపల్లి మండలం మేకలతండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహాం వద్ద పీఏగా పనిచేస్తున్న జాటోత్ వీరన్న కుమారుడైన జాటోత్ సైదులు 10రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. గురువారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సైదులు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, రామ్మూర్తి నాయక్, గుగులోత్ భీముడు, తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, హీరాలాల్, వైరా నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు ధారావత్ వినోద్ కుమార్, సేవాదళ్ అధ్యక్షుడు బావ్‌సింగ్, మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు , వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ శ్రీనునాయక్, మాజీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్‌పాషా, గుగులోత్ మంగ్యనాయక్, తొగరు శ్రీను పాల్గొన్నారు.

## రామయ్యకు ఇమ్మడి నివాళి....



**కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త :**

కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈదర చలపతి, కోటేశ్వరరావు తండ్రి ఈదర రామయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మాణిక్యారం వెళ్ళి ఈదర రామయ్య భౌతికఖాయాన్ని సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్బంగా తిరుపతిరావు మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తొగరు శ్రీను, ఎర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, సొసైటీ మాజీ డైరెక్టర్ అడపా పుల్లారావు, చాగంటి వెంకటేశ్వర్లు (చిన్నా) తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలన్నీ అమలు చేయాలి



**సత్తుపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో గురువారం భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది . మాస్ లైనన జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇళ్లు, ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని వారు వృద్ధులవుతూ తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లై వేరు కాపురాలు పెట్టి అందులోనే ఇరుగు బ్రతుకులు బ్రతుకుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ కేసీఆర్ నిరంకుశ పాలన వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని, ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నో హామీలు ఇచ్చి 7 నెలలు కావొస్తున్నా ఇచ్చిన వాగ్దానాలు అమలులో తాత్సారం కనిపిస్తుందన్నారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత అన్ని వర్గాల ప్రజల సమస్యలెన్నో ఉన్నాయన్నారు. వ్యవసాయానిన సంక్షోభం నుండి రక్షించడానికి ఎమ్మెల్సీ కోసం కేంద్రంతో కొట్లాడటంతోపాటు అన్ని రకాల పంటలకు భృతి ఇవ్వాల్సి ఉందని, అలాగే పాత రుణాలు మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక కనీస వేతన చట్టం అమలు చేయాలని వారికి ఇస్తానన్న ఏడాదికి రూ. 12 వేలు అమలు చేయలేదని అన్నారు. నిరుద్యోగ ఖాళీలన్నింటిపై శ్వేత పత్రం ప్రకటించి వారికి జాబ్ క్యాలెండర్ ప్రకటించి భర్తీ చేయాలని, విద్యార్థుల స్కాలర్‌షిప్ రియాంబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాలు తర్వాత పెండిగ్‌లో ఉన్నాయని వీటిని విడుదల చేయటమే జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ పనులకు బిల్లులు విడుదల చేయలేదని, ఆరోగ్య శ్రీ బిల్లులు రాక రోగులను ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పోడు భూముల సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని, ధరణి సమస్యతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తెల్ల రేషన్‌కార్డులు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇచ్చి 10 లక్షల రూపాయలు గృహ నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ పె న్షన్లు మంజూరు చేయాలని, వ్యవసాయ కార్మికులకు రూ. 12000 జీవన భృతి అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్, ఒగ్గు నాగిరెడ్డి, కొరసా వెంకటేష్, పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు, దుంప రాఘవులు, రెడ్ వెంకటేష్, కందిమళ్ల ప్రసాద్,ఆదాం, కృష్ణ, దేవి, చిన్నభద్రం, సురేష్, అలివేలు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల వర్గీకరణ అమలుకు సుప్రీం కోర్టు తీర్పు

**సత్తుపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



ఎస్సీలను ఏ,బి,సి,డి లుగా వర్గీకరించాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగా ఆధ్వర్యంలో గత 30 ఏళ్లగా చేస్తున్న పోరాటాల ఫలితంగా భారత సుప్రీం ధర్మాసనం గురువారం ఎస్సీలను ఏబీసీడీల వర్గీకరణ అమలు చేయాలని తీర్పు ఇవ్వడంతో 30 ఏళ్ల సుదీర్ఘ కాల పోరాటానికి ఫలితం లభించినట్లయింది. భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరణ అమలు చేయాలని తీర్పు రావడంత సత్తుపల్లి రింగ్ సెంటర్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ మరియు బీజేపీ నాయకులు సంయుక్తంగా ప్రధాని నరేంద్ర మోడీ, ఎ ంఆర్‌పిఎస్ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ స ందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, నియోజకవర్గ పార్టీ క న్వీనర్ బాస్కర్ల వీరం రాజులు ఈ రిజర్వేషన్ కోసం మద్దతు పలికి అమలు కావడానికి సహకరించిన బీజేపీ నాయకులు భారత ప్రధాని నరేంద్ర మోడీకి, 30 ఏళ్ల నుండి రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఎంఆర్‌పిఎస్ నేత మందా కృష్ణమాదిగకు వారి అడుగు జాడలో నడిచి పోరాటం చేసిన ప్రతి ఒక్కరికీ మరియు అన్ని వర్గాల ప్రజలకు ఈసందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌ఎస్ నాయకులు గోళ్లమూడి శ్రీనివాసరావు, ముత్తారావు, లక్ష్మణ్, సురేష్, శివ తదితరులతో పాటు బీజేపీ నాయకులు పాలకొల్లు శ్రీనివాస్, భానోత్ విజయ్, శివ యాదవ్, కార్తీక్ యాదవ్, నిమ్మగడ్డ శ్రీనివాస్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కల్లూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్లూరు ఎస్సై షాకీర్, సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం కల్లూరు బస్టాండ్‌లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా సంతోషకరమైన రోజులలో ఒక మొక్క నాటాలని, తద్వారా సమాజాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఎస్సై షాకీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో కల్లూరులో పెద్ద ఎత్తున మొక్కలు నాటటం హర్షించదగిన విషయం అన్నారు. కల్లూరు బస్టాండ్‌లో మొక్కలు నాటేందుకు గ్రామపంచాయితీ ఈఓ. నాగేశ్వరరావు సహకారం మరువలేనిదని డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ సాహితి, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కె. మునీర్ పాషా, సిబ్బంది కంచి సాంసన్, ఫీల్డ్ అసిస్టెంట్ మిద్దె బాబు గౌడ్ పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం ప్రైవేట్ పరం చేసే ఆలోచనను విరమించుకోవాలి



**కల్లూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త** మధ్యాహ్న భోజన పథకం ప్రైవేట్ పరం చేసే ఆలోచనను విరమించుకోవాలి మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఏఐటియూసి ఆధ్వర్యంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేమ రాంబాబు మాట్లాడుతూ సెంట్రలైజ్ విధానం పేరుతో మధ్యాహ్న భోజన పథకంలో ప్రైవేట్‌పరం చేసే ఆలోచనను విరమించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రూ. 10 వేల వేతనం ఇస్తానన్న హామీను నేటి వరకు కూడా అమలుపరచకపోవడంతో దాని ఊసేలేదన్నారు. అప్పో సొప్పో తెచ్చి ప్రభుత్వం ఇవ్వకపోయినా గత 22 సంవత్సరాల నుండి పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నారని ప్రభుత్వం ఆలోచించి పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని ఈ సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, కార్మికులు సత్యవతి, అలివేలు, మరియమ్మ, చిట్టెమ్మ, నాగమణి, అప్సర్‌బి, నాగూర్‌బి పాల్గొన్నారు.

## కల్లూరు మండలంలో తల్లిపాల వారోత్సవాలు

**కల్లూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త** కల్లూరు మండలంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.



గురువారం మండల పరిధిలోని చిన్నకోరుకొండి, చంద్రుపట్ల, పేరువంచ, కల్లూరు సర్కిల్ పరిధిలో ఏడో తేది వరకు ఈ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ పర్యవేక్షకులు సుజాత, భవానీలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# నేడు ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామసభ

**తల్లాడ, ఆగస్టు 01 ప్రభాతవార్త**



తల్లాడ మండల ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామసభ శుక్రవారం ఉదయం గం. 9.00లకు ప్రారంభమవుతుందని ఎంపిడిఓ యం. చంద్రమౌళి వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలో ఉపాధి హామీ నిధుల నుంచి చేపట్టిన పనులపై ముందుగా గ్రామంలో సోషల్ ఆడిట్ గ్రామసభలు నిర్వహించిన అనంతరం మండలానికి సంబంధించి నిర్వహించే సభలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామి సిబ్బంది హాజరు కావాలని ఆయన కోరారు.

# జక్కంపూడి దంపతులకు నివాళులర్పించిన సాధు రమేష్‌రెడ్డి



**తల్లాడ, ఆగస్టు 01 ప్రభాతవార్త** మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ప్రేమలత భార్యాభర్తలు మృతిచెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి గురువారం వారి చిత్రపటాలకు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులు కిషోర్‌ను పరామర్శించారు. భార్యాభర్తలు మృతిచెందడం బాధాకర మన్నారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాతా రఘురాం, సింగు రాజయ్య, మాదాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

**పెనుబల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త**



మండల పరిధిలోని లంకపల్లి సర్కిల్ కల్లూరు ప్రాజెక్టు రామచంద్రరావు బంజర్ గ్రామ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం నందు గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. 0 నుండి ఆరు నెలల పిల్లల తల్లులు, 7 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల తల్లులు, వార్డు నెంబరు, గర్భిణీలు, బాలింతలు హాజరవ్వగా పిల్లల బరువు గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పి. ఆంజమ్మ, ఆయా ఎస్. కృష్ణవేణి, వార్డు నెంబర్ భార్య కంచు సీత, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడీఎస్ ప్రాజెక్టులో విధుల్లో చేరిన 7గురు నూతన సూపర్‌వైజర్లు

**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కామేపల్లి ఐసిడీఎస్ ప్రాజెక్టుకు నూతనంగా బదిలీపై 7గురు సూపర్‌వైజర్లు రావడం జరిగిందని సీడీపీవో ఎన్.దయామణి గురువారం తెలిపారు. గీతాబాయి, దేవేంద్రమ్మ, రమణ, బక్కమ్మ, కృష్ణకుమారి, లక్ష్మీభవానిలు నియమితులై వారు విధుల్లో చేరినట్లు తెలిపారు. వి.లలితమ్మ, రాధమ్మ ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారని ,పోస్ట్ (గ్రేడ్ వన్) ఖాళీగా ఉన్నదని తెలిపారు. మండలంలో కొత్తగా బదిలీపై వచ్చిన సూపర్‌వైజర్‌లకు సెక్టార్స్ కేటాయించడం జరిగిందని తెలపారు. కామేపల్లి సెక్టార్‌కు పి.లక్ష్మీ, గోవిందాల సెక్టార్‌కు వి.లలితమ్మ, ముచ్చర్ల సెక్టార్‌కు జి.కృష్ణకుమారిని కేటాయించినట్టు వెల్లడించారు.

# అంగనవాడి తల్లి పాల వారోత్సవాలు

ఆళ్ళపల్లి అగష్టు 01 ప్రభాతవార్త:



మండల పరిదిలో అంగనవాడి కేంద్రాలో తల్లి పాల వారోత్స వాలు అగష్టు 1వ తారీఖు నుండి 7 వ తారీఖు వరకు జరపాలని సూపర్వైజర్ విజయకుమారి అన్నారు. బుదవారం పాతురూ గ్రామపంచాయితీలో అంగనవాడి కేంద్రంలో వారు తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యత గురించి పుట్టిన బిడ్డకు గంట లోపు పాలు పట్టించాలని ఆ పాలని ముర్రు పాలంటారని ఆ పాలలో వ్యాదినిరోదక శక్తి ఎక్కువగా ఉంటుందని 6 నెలల వరకు తల్లి పాలు పుట్టిన బిడ్డకు పట్టించాలని అవగాహన కల్పించటం జరిగిందని అన్ని గ్రామాలలో అంగనవాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్స వాలు జరిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్స్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# మొక్క జొన్న పంటలను పరిశీలన

ఆళ్ళపల్లి అగష్టు 01 ప్రభాతవార్త:



మండల పరిధిలో మర్కోడు లోద్దిగూడెం నడిమిగూడెం గ్రామాలలో రైతులు వారి వ్యవసాయ భూములలో వేసిన మొక్క జోన్న పంటలను బుదవారం వ్యవసాయ జిల్లా అధికారి బాబురావు పంటలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొక్క జోన్న వేసిన రైతులకు ఎరువులు ఎలా వాడాలో ఎప్పుడెప్పుడు పురుగు మందులు పిచికారి చేయాలో రైతులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో మాజి కొమరం వెంకన్న నర్సి హరావు ఏఈఓలు వంశీ,అరుణ రైతులు పాల్గోన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పుతో సంబరాలు



పినపాక, ఆగస్టు 01 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ సమంజసమే అని ఆయా రాష్ట్రాలకు వర్గీకరణలో అధికారం ఉందని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో జిల్లా ఎమ్మార్పిఎస్ నాయకులు పల్లెపోగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం సంబరాలు చేసుకున్నారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డులో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఎమ్మార్పిఎస్ నాయకుడు మందా కృష్ణ మాదిగ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని 30 ఏండ్లుగా శ్రమించిన పోరాటం ఫలితంగా సుప్రీం కోర్టు తీర్పు చెప్పడంతో తమ పోరాటం సత్ఫలితాన్ని ఇచ్చిందని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నామని, దశాబ్దాల పోరాటఫలితమే సుప్రీంకోర్టు తీర్పు అని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు అన్నారు. గురువారం మణుగూరులో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నోఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం నిరసనలు, ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అన్నింటి ఫలితంగా సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. తీర్పు సమన్యాయం, సమధర్మంగా ఉందని ఆయన అన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని చేసిన పోరాటంలో న్యాయం, ధర్మం గెలిచిందన్నారు. ఈ తీర్పు ఒక వర్గానికి వ్యతిరేకం కాదని గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో ఎంతో మంది అమరు లయ్యారని ఆయన తెలిపారు.

– ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని మణుగూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ అన్నారు. ఆయన గురువారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. గత 30ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ కేసులో సుప్రీంకోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పును వెలువడించిందని అన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేయడంలో కీలకపాత్ర వహించిన కేంద్రప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

# జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు

నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:



నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్ పాల్‌గా ఎం.వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్ పాల్ ఎస్.సత్యనారాయణ శాస్త్రి సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయి వెళ్ళారు. అలాగే, ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న 9మంది అధ్యాపకులు, భోదనేతర సిబ్బంది వివిధ ప్రభుత్వ కళాశాలలకు బదిలీ అయి వెళ్ళారు. ప్రభుత్వ ఇంటర్మీడియెట్ విద్యా మండలి సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా ఇక్కడి ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు వై.సత్యనారాయణరెడ్డి, కే,గురవయ్య, ఆర్.ఆమోస్, కే.భరత్‌కుమార్, లైబ్రరీయన్ కే.రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ ఎస్‌డి.చాంద్‌పాషా, టైపిస్టు ఎన్.వెంకటనారాయణ, రికార్డు అసిస్టెంట్ కే.లక్ష్మీ వివిధ ప్రభుత్వ కళాశాలకు బదిలీ పై వెళ్ళారు.

# ఎస్సీవర్గీకరణ సాధించడం హర్షణీయం

నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:




ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 30ఏళ్ళుగా ఉద్యమ పోరాటం నిర్వహిస్తున్న ఎమార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణమాదిగా చేపట్టిన సుదీర ఘ పోరాటానికి సుప్రీమ్‌కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ హర్షం ప్రకటించారు. గురువారం నేలకొండపల్లి నందు విలేకరులతో నున్నా రవికుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ ఉద్యమ పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు న్యాయం జరిగిందని ఆయన చెప్పారు. ఎస్సీ వర్గీకరణ సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ, ఇతర ఎమ్మార్పీఎస్ నాయకులకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటానికి సహకరించిన ప్రధానమంత్రి నరేంద్రమోడి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి, రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, కేంద్ర హోమ్‌శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు కోవా లక్ష్మణ్, బిజేపి జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలను ఏకీకృతం చేసి పోరాడుతాం

*8, 9, 10 తేదీల్లో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు*

*- మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య*

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :

ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లకు భంగం కలిగించేలా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఉందని, ఆర్టికల్ 341కి విరుద్ధంగా రాజకీయ ప్రమేయం ఉండేవిధంగా ఉందని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఆయన గురువారం మణుగూరులో మాల ప్రజాసంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ బూర్గుల వెంకటేశ్వర్లుతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందని అన్నారు. న్యాయనిపుణులతో చర్చించిన అనంతరం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో ఢిల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మాలమహానాడు దేశంలోని వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలను, వివిధ సంఘాలను ఏకీకృతం చేసి పోరాడుతామని అన్నారు. రిజర్వేషన్లలో వర్గీకరణ మళ్లీ సూక్ష్మ వర్గీకరణకు దారితీస్తుందని తద్వారా రిజర్వేషన్లకు భంగం కలిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మాలమహానాడు జిల్లా, మండల నాయకులు గులగట్టు ఎల్లయ్య, పీర్నాకి నవీన్, విల్సన్, వేర్పుల నరేష్, దాసరి ఏసురత్నం పాల్గొన్నారు.

# సురేష్‌బాబు మృతిపట్ల న్యాయవాదుల సంతాపం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :

భద్రాద్రి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది వి.సురేష్‌బాబు మృతిపట్ల మణుగూరు బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు సంతాపం తెలిపారు. మణుగూరుకోర్టులో మెజిస్ట్రేట్ సూరిరెడ్డి, న్యాయవాదులు 2నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఎంతోమంది జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శకంగా సురేష్‌బాబు నిలిచారని కొనియాడారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ సెక్రెటరీ దాసరి కవిత, న్యాయవాదులు కిషన్‌రావు, కందిమల్ల నర్సింహారావు, విజయారావు, నగేష్, చొక్కయ్య, సావిత్రి, రామ్మోహన్‌రావు, సర్వేశ్వరరావు, పోశం భాస్కర్, వెంకటరత్నం, అశోక్, అన్వేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# ఎస్సీవర్గీకరణ తీర్పు పట్ల ఎమ్మార్పీఎస్ సంబరాలు



నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీమ్‌కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల మాదిగ హక్కుల పోరాట సమితి, మహజన సోషలిస్టు పార్టీ, వికలాంగుల హక్కుల పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి నందు ఘనంగా సంబరాలు నిర్వహించారు. స్దానిక పొట్టిశ్రీరాములు సెంటర్ నందు ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు బాణాసంచాకాల్చి ఆనందోత్స వాలు జరుపుకున్నారు. డప్పు వాయిద్యాలు, డిజె సౌండ్ సిస్టిమ్‌లతో వారు గ్రామ వీధులలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి జిందాబాద్, మంద కృష్ణమాదిగ నాయకత్వం వర్దిల్లాలి అంటూ వారు నినాదాలు చేసారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్దాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముప్పైఏళ్ళ సుదీర్ఘ పోరాటం నేడు విజయం సాధించిందని వారు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు వంగూరి ఆనందరావు, పగిడికత్తుల వీదయ్య, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, నాయకులు పొట్టపింజర బాలస్వామి, తోళ్ళ వెంకన్న, బండి కరుణాకర్, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాస్‌లైన్ ఆధ్వర్యంలో ధర్నా




నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మాస్‌లైన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆంధోళన నిర్వహించారు. అర్హులైన పేదలు అందరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంకు రూ.10లక్షలు నిధులు కేటాయించాలని, వృద్దులకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్ ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని నినాధాలు చేస్తూ ఆంధోళన నిర్వహించారు. అనంతరం, డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్‌కు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ డివిజన్ నాయకుడు పగిడికత్తుల రామదాసు, మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, పెద్దపాక వెంకన్న, దాసరి వంశీ, ఐఎఫ్‌టియు నాయకులు రాజపుత్ర జనార్దన్‌సింగ్, లక్కం మంగయ్య, ప్రవీణ్, షకీలా, కమలమ్మ, స్వరూప, ఉమారాణి, రేణుక, రాజశేఖర్ పాల్గొన్నారు.

# జాన్‌కు ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు పీకేఓసీ-2 ఈపీ ఆపరేటర్ పప్పుల జాన్ పదవీవిరమణ సన్మానోత్స వ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, మాలప్రజాసంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ బూర్గుల వెంకటేశ్వర్లు, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ హాజరై పప్పుల జాన్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా అధికారులు, కార్మికసంఘాల నాయకులు, పలుపార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, పలు సేవాసంస్థల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా 58 గురుకుల విద్యాసంస్థలు

**అమెరికా,బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా తరహాలో**

**అత్యున్నత ప్రమాణాలతో విద్యాసంస్థ**

**రఘునాథపాలెంలో నారాయణ ట్రస్ట్ గ్రీన్ సిగ్నల్**

**13.07ఎకరాల విస్తీర్ణం కేటాయింపు**

**కేజి నుంచి 12వతరగతి వరకు అనుమతి**

**తక్కువ ఫీజుతో సిబిఎస్ సిలబస్**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష**



**రఘునాథపాలెం, ఆగస్టు 1,(ప్రభాతవార్త):** అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్వామి నారాయణ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుకుల విద్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ప్రకటించింది. ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్, చేనేత, జౌళిశాఖల మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ఏకైక మండలం రఘునాథపాలెంను ఈ మేరకు ఎంపిక చేశారు. గురువారం మంత్రి తుమ్మల నిర్వహించిన సమీక్ష సమావేశంలో 13.07ఎకరాల విస్తీర్ణంలో కేజి నుంచి 12వ తరగతి వరకు గురుకుల విద్యాలయాన్ని నెలకొల్పాదానికి నిర్ణయించారు. మార్కెట్ ధరకు భూమిని కేటాయించినందుకు అత్యున్నత ప్రమాణాలతో అంతర్జాతీయ విద్యా సంస్థల కన్న తక్కువ ఫీజులతో సిబిఎస్ సిలబస్ ద్వారా ఈ విద్యాలయం కొలువు దీరబోతుందని మంత్రి తెలిపారు. స్వామినారాయణ గురుకుల ట్రస్ట్ భారతీయ సంస్కృతి ప్రతిబింబించే విధంగా ఉంటుందని ఉమ్మడి ఖమ్మం భద్రాద్రిజిల్లాలతో పాటు పక్కనే ఉన్న వివిధ జిల్లాల ద్వారా సుమారు 500 మంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. స్వామి నారాయణ గురుకుల ట్రస్ట్ గత 77 సంవత్సరాలుగా సామాజిక సేవల్లో నిమగ్నమై దేశ వ్యాప్తంగా 58గురుకుల విద్యా సంస్థలకు స్థాపించడం జరిగిందని ట్రస్ట్ నిర్వహకులకు మంత్రి వివరించారు. అమెరికా,బ్రిటన్,కెనడా, ఆస్ట్రేలియా దేశాల్లో గురుకులాలను ఏర్పాటు చేసిన తరహాలో రఘునాథపాలెంలో కూడా అత్యున్నత ప్రమాణాలతో ఈ ట్రస్ట్ ద్వారా గురుకులాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలత వ్యక్తంచేసినందుకు తన నియోజక వర్గాన్ని ఎంపిక చేయడం పట్ల మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ గురుకుల ట్రస్ట్‌లో ఇంటర్నేషనల్ విద్యా సంస్థల కన్న తక్కువ ఫీజుతో చక్కని వసతి భోజనం సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. డేస్కాలర్ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించబడుతుందని జాతీయ స్థాయి విద్యారం గంలో పలు అవార్డులు అందుకున్న ఈ గురు కుల సంస్థ ఖమ్మం జిల్లాకు వరం అన్నారు. రఘునాథ పాలెంలో నిర్మించతలపెట్టిన గురుకుల విద్యాలయంలో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# పేదలు, కష్టాలు ఉన్నంత వరకు కమ్యూనిజం ఉంటుంది

**పట్టుదల, క్రమశిక్షణ, ధైర్యానికి వెంకట్రావమ్మ ఆదర్శం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



**బోనకల్, ఆగస్టు 01, ప్రభాతవార్త** కష్టాలు, పేదలు, పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు కమ్యూనిజం ఉంటుందని, పట్టుదల, క్రమశిక్షణ, చైతన్యానికి వెంకట్రామమ్మ ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో సిపిఎం నాయకురాలు, పారా వెంకట రావమ్మ సంస్మరణ సభ సిపిఎం శాఖ కార్యదర్శి బండి నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగింది. తొలుత వెంకట్రావమ్మ చిత్రపటానికి తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, తదితరులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పారా నారాయణరావు, పారా లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతి తెలిపారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో తమ్మినేని మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమం సాదాసీదాగా సాగేది కాదన్నారు. కష్టాలు, కన్నీళ్లతో కమ్యూనిస్టు ఉద్యమాలు సాగుతాయ న్నారు. కమ్యూనిస్టులు తొందరగా అధికారంలోకి రారన్నారు కమ్యూనిస్టు పార్టీని అడ్డం పెట్టుకుని పదవులు, డబ్బులు సంపాదన కుదరదన్నారు. ఓడిపోతే కుంగిపోవడం, గెలిస్తే పొంగిపోవడం కమ్యూనిస్టు నైజం కాదన్నారు. వెంకట్రావమ్మ భర్త అమరజీవి వెంకటేశ్వరరావు ఆ నాడు గ్రామంలో పథకం ప్రకారం హత్యకు గురైనా ఆయన కుమారులు వెనకడుగు వేయకుండా పార్టీ నీడలోనే తీర్చి దిద్దడం ఆమెకే సొంతమన్నారు. గ్రామంలో ఎన్ని ఆటంకాలు, కష్టాలు ఎదురైనా తట్టుకుని సిపిఎంను అభివృద్ధి పథంలో నడిపించడంలో అగ్రభాగాన ఉన్నారన్నారు. ఆమె పట్టుదల, క్రమశిక్షణ మన అందరికీ ఆదర్శం అన్నారు. తన ఇంటిని సిపిఎం కార్యాలయంగా మార్చి ఎంతోమంది పేదల సమస్యల పరిష్కారంలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు.

**కష్టాలుఎదురైనప్పుడే ముందుకు సాగాలని నిరూపించారు : సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

కష్టాలు, కన్నీళ్లు ఆటంకాలు ఎదురైనప్పుడు ఎలా ముందుకు సాగాలో వెంకట్రావమ్మ నిరూపించారని ఆమెను అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ఆళ్లపాడు సిపిఎం అభివృద్ధిలో ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ సభలో చింతల చెరువు కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ ఉపాధ్యక్షుడు ఉమ్మనేని కోటయ్య,

దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర రూరల్ కార్యదర్శి మంద సైదులు, మధిర పట్టణ మాజీ కార్యదర్శి పాపినేని రామనర్సయ్య, విశ్రాంత లెక్చరర్ కిలారు కృష్ణయ్య, మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కిలారు సురేష్, మోటమర్రి సొసైటీ అధ్యక్షులు బొజ్జ పుల్లారావు, గుగులోతు పంతు, లగడపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ఎంఆర్‌పిఎస్ సంబరాలు

**ఎస్సీవర్గీకరణకు సుప్రీం తీర్పు పట్ల హర్షం**

**30ఏళ్ల సుదీర్ఘపోరాటానికి దక్కిన ఫలితం**

**ఖమ్మం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):** మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల కఠోర ఉద్యమ ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం జెడ్పీ సెంటర్‌లోని అంబెద్కర్ చౌరస్తా వద్ద ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,బాణాసంచాలు కాల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా జనరల్ సెక్రటరి వేలాద్రి, విహెచ్‌పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షులు సామినేని భవాని చౌదరిలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30సంవత్సరాలుగా అలుపెరగని పోరాటాలు చేసారని, అనేక నిర్బంధాలు బలిదానాలు, వేలాది మంది జైలు జీవితాలు నడుమ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తి ఎస్సీ వర్గీకరణ తీర్పును వెల్లడించారని సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైనది. అన్ని రాష్ట్రాలు వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెల్లడించడం జరిగింది. మందకృష్ణ మాదిగ విజయమని, యావత్ మాదిగ జాతి, మాదిగ అమరవీరుల విజయమని వారు మీడియా ముందు భావోద్వేగాన్ని కనబరిచారు. ఈ కార్యక్రమంలోఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్ జిల్లా, రాష్ట్ర జాతీయ, నగర, మండల నాయకులు కార్యకర్తలు కొలిగిపోగు వెంకటేశ్వరరావు,సింగరేణి ఎక్స్ సర్పంచ్ ఆదర్శ ప్రవంతి, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము,బాకీ శ్రీను, మంద గోపాలరావు, దుడ్డేల సైదులు, కంచర్ల మోహన్, ఆదరణ ఉపేందర్, గుడ్ల మంగమ్మ, కనకం జనార్దన్, సూర్యవల్లి నాగేశ్వరరావు, గుంజులూరి వెంకటేశ్వర్లు, షేక్‌పాషా, గుర్రం వీరన్న,పెనుగూరి నాగేశ్వరరావు, ప్రభాకర్‌రావు, జాంబవ వారసుల గ్రూపు అధినేత మరికంటి కన్నారావు, ప్రముఖ జర్నలిస్ట్ అరెంపుల అంబేద్కర్, గాజుల కృష్ణారావు, గాజుల ముత్తయ్య, చిప్పలపల్లి వీరస్వామి, కర్రి చిన్ని, శ్రీను, ఉపేందర్, నాగరాజు తదితర వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయవాదుల క్రీడా పోటీలు ప్రారంభం

**ఖమ్మం లీగల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



ఆగస్టు 15న పురస్కరించుకొని న్యాయవాదులకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నెరెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియంలో వాలీబాల్ పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ ప్రారంభించారు. వాలీబాల్ పోటీలో నాలుగు జట్లు పోటీపడ్డాయి. దానిలో మొదటి విజేత జట్టు గరిక సంపత్ జట్టు విజేతగా నిలిచారు. రెండవ విజేత జట్టు మర్రి ప్రకాష్ విజేతలుగా నిలిచారు. కబడ్డీ పోటీలో మూడు జట్లు పోటీబడ్డాయి. దానిలో విన్నర్ జట్టు కె.కృష్ణ, రన్నర్‌గా గరిక సంపత్ విజేతగా నిలిచారు. ఈ పోటీలకు ఆర్గనైజర్స్‌గా తన్నీరు పావయ్య, తాళ్ల వెంకటనారాయణ, మర్రి ప్రకాష్, రామబ్రహ్మం వ్యవహరించారు.

# సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త

**గంట వ్యవధిలో డయల్ 1930 ఫిర్యాదు స్వీకరణ**

**దొంగిలించిన మొత్తాన్ని స్తంభింపచేయవచ్చు**

**గోల్డెన్ అవర్‌లో సద్వినియోగం**

**పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సమీక్ష**

**క్రైంఖమ్మం,ఆగస్టు 1, ప్రభాతవార్త:** సైబర్ నేరాల ద్వారా సొమ్ము పోగొట్టుకున్న బాధితులు గోల్డెన్ అవర్ గంట వ్యవధిలో1930కి ఫిర్యాదులు స్వీకరించవచ్చని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. గురువారం నగరంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా సైబర్ నేరాలు, ఎన్డీపిఎస్ యాక్ట్, పోక్సో కేసులు, రోడ్డు ప్రమాదాలపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రేవ్,నాన్‌గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు,పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ వివరించారు. సైబర్ నేరాల్లో ఫిర్యాదులు చేయడం ఆలస్యం అయిన ఎడల సైబర్ నేరగాళ్లు అట్టి సొమ్మునుకాజేసి వేర్వేరు ఖాతాల్లోకి బదిలీ చేసే అవకాశం ఉందన్నారు. దేశంలోని మారుమూలప్రాంతాల్లోని బ్యాంకుల నుంచి అట్టి సొమ్మును డ్రా చేసుకునే వీలుందని తద్వారా దర్యాప్తు రికవరి ఆలస్యం అవుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో విధిగా విజిబుల్ పోలీసింగ్ అమలుచేయాలని సమాచార సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వాటిని కట్టడి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదంలో బ్లాక్‌స్పాట్‌గా గుర్తించిన ప్రదేశాల్లో లోపాలను సరిదిద్ది సిగ్నల్‌లైట్లు బారికేడ్ల వినియోగం రేడియం స్టిక్కర్లు, సైన్‌బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం తాగే వాహనాలు నడిపే వారికి కేసులను నమోదు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కార దిశగా అధికారులను గుర్తించి కేంద్రీకరించి క్రమబద్దీకరణకు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. కొత్త క్రిమినల్ చట్టాలు పకడ్బందీగా అమలు చేయడానికి జీరో ఎఫ్ఐఆర్ మొదలుకొని సమర్ధవంతంగా విధి నిర్వహణలో ఆన్‌లైన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. తద్వారా ఎస్ఎంఎస్ వంటి ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్ల ద్వారా సమన్లు జారీ చేయడం క్రూరమైన నేరాలకు సంబంధించిన నేర దృశ్యాలను తప్పనిసరిగా వీడియోగ్రఫీ చేయాలన్నారు. నియమ నిబంధనల ప్రకారం న్యాయవ్యవస్థలో తీసుకొచ్చిన కీలక మార్పులను దృష్టిలో పెట్టుకొని కేసుల విచారణ దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్, ఏసిపిలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి,రెహమాన్, రఘు,శ్రీనివాసరావు, వెంకటేష్, ప్రసన్నకుమార్, రవి, ఫణిందర్, సాంబరాజు, మల్లయ్య పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల ముందు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాల ముందు ఆ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఆందోళన, నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులను ఎటువంటి కారణం లేకుండా హోం సిక్ పేరుతో ఇంటికి పంపివేయడం అన్యాయమని, ఇస్తే అందరు విద్యార్థులకు హోం సిక్ ఇవ్వాలని, కొందరికే ఇవ్వడంపై వారు పాఠశాల ముందు ఆందోళన చేశారు.

**-విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే హోంసిక్**
**-ఏకలవ్య ప్రిన్సిపల్ సురేఖ**

కొందరు విద్యార్థుల ప్రవర్తన సరిగ్గా లేనందున క్రమశిక్షణ చర్యల్లో భాగంగా హోం సిక్‌ను ఇస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రాత్రి సమయంలో విద్యార్థులపై ప్రత్యేక నిఘా ఉంచి ఉపాధ్యాయులచే పర్యవేక్షణ చేపట్టామని, కొంతమంది విద్యార్థుల తీరు సరిగ్గా లేనందున మందలించి కౌన్సిలింగ్ ఇస్తున్నామని, విద్యార్థుల ప్రవర్తన సరిచేసేందుకు తల్లిదండ్రులకు సమాచారం కూడా ఇస్తున్నామని, విద్యార్థులను బాధపెట్టే దురుద్దేశ్యం మాకు లేదని, విద్యార్థుల మంచి భవిష్యత్తునే లక్ష్యంగా పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పనిచేస్తున్నామని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బూర్గంపహాడ్ తహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి పేర్కొన్నారు. గురువారం బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో భద్రాచలం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల బస్‌పాస్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ప్రభుత్వం దివ్యాంగులకు ఫించన్‌లతో పాటు 50 శాతం రాయితీతో బస్సు పాస్ సౌకర్యం కల్పించిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 31 మందికి బస్సు పాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్సు విలేజ్ ఆఫీసర్లు సీహెచ్ రమేష్, బీఆర్కే రెడ్డి, తోకల మోహన్‌రావు, రామకృష్ణ, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, జోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డికి అభినందనలు తెలిపిన కాంగ్రెస్‌నాయకులు

*పాలకుర్తి, ఆగష్టు 1 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అమెరికాలో ప్రముఖ సభకు వెళ్లుతున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాక్స్ తొర్రూరు చైరనమన్, వరంగల్ డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, కుమారస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-అదనపు ఎస్పై నాగభిక్షం**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అదనపు ఎస్పై నాగభిక్షం అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఐటీసీ ఎమ్మెస్కే, ప్రథమ వృత్తి విద్యా శిక్షణ కేంద్ర నందు గురువారం బూర్గంపహాడ్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ .. మాదక ద్రవ్యాల నివారణ, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే నష్టాలను, వీటి వలన వచ్చే అనార్థలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. సరైన పత్రాలు, లైసెన్స్ లేకుండా ఎవ్వరూ ఎటువంటి మోటార్ వాహనాన్ని నడపకూడదని, అనుమతించకూడదని చెప్పారు. పరిసరాల్లో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు గమినించినట్లయితే, 100కు డయల్ చేయడం లేదా దగ్గరలోని పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పై సత్యం, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఐటీసీ ఎమ్మెస్కే ప్రథమ్ వొకేషన్ సెంటర్, భద్రాచలం క్లస్టర్ హెడ్ నరేష్, ఉపాధ్యాయులు, ఎలక్ట్రికల్ సెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మాహత్యకు పాల్పడిన విద్యార్థిని పరామర్శించిన ఐటిడిఏ పీవో

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మానసికంగా ఒత్తిడికి లోనై ఇష్టం లేని కళాశాలలో చేర్పించడం వలన ఆత్మాహత్య యత్నానికి పాల్పడడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. గురువారం గురుకుల కళాశాలలో బుధవారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన గిరిజన బాలికను భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి ఆత్మహత్యయతానికి గల కారణాలను ఆమె తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి వరకు తెలుగు మీడియం చదివి గురుకుల కళాశాలలో ఇంటీర్మిడియట్ మొదటి సంవత్సరంలో సీటు సంపాదించడం జరిగిందని, కానీ గురుకుల కళాశాలలో పూర్తిగా ఇంగ్లీషులో విద్యాబోధన ఉండడం వలన సబ్జెక్టులు సరిగా అర్థం కాకపోవడం వలన తన మనసులోని బాధను ఆమె తల్లికి తెలియజేయడం జరిగిందని, వారం పది రోజుల తర్వాత పై అధికారుల దృష్టికి తీసుకొని పోయి వేరే కళాశాలలో చేర్పిస్తానని బాలికకు నచ్చజెప్పి కళాశాలకు పంపడం జరిగిందని, బాలిక యొక్క మనసులోని మనోవేదనను ఎవరికి చెప్పుకోలేక ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, ప్రస్తుతం బాలికకు ఎటువంటి ప్రాణాపాయం లేదని, విద్యార్థినితో స్వయంగా మాట్లాడడం జరిగిందని,



బాలిక, ఆమె తలనఇల కోరిక మేరకు బాలిక కోరుకున్న కళాశాలలో ఆమెకు సీటు ఇప్పించి చదువుకునేలా అవకాశం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనలర్ డేవిడ్ రాజ్, ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు సరైన వైద్యం అందించాలి

**-ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో గౌతమ్**

*భద్రాచలం ప్రభాతవార్త:*



ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం వచ్చే గిరిజనుల పట్ల డాక్టర్లు, సిబ్బంది మర్యాద పూర్వకంగా వారికి సరియైన వైద్యం చేసి ఇంటికి సంబంధించిన పరిసరాల పరిశుభ్రత గురించి వారికి అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రతి వార్డును పరిశీలించి, గిరిజనులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తూ ఉంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుండి అంబులెన్స్‌లో తీసుకోని రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిది పరిశీలించి, తల్లితోపాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. డాక్టర్లు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులను మర్యాదపూర్వకంగా పలకరించి వారికి వైద్య సేవలు అందించానలి అన్నారు. అనంతరం వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను ఆసుపత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నవి, లేనిది అడిగి తెలుసుకొని, మీ ఇంటిలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ముందుగానీ ఇంటి వెనుక గాని నీరు నిలువ ఉండకుండా చూడాలని, నీరు నిలువ ఉండటం వలన దోమలు వృద్ధి చెంది టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంక్రమిస్తాయని రోగులకు సూచించారు. రోగులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి చికిత్స చేయించుకోవడానికి వచ్చే రోగితోపాటు, ఉన్న కుటుంబ సభ్యులకు కూడా సక్రమంగా పుష్టికరమైన ఆహారం అందించాలని అన్నారు. వంట గదిలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. త్వరలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు, రేడియాలజిస్ట్ పోస్టులు భర్తీ చేయడానికి ప్రయత్నిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందించిన పెద్ది

*దేవరుప్పుల, ఆగష్టు 1 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జోగు సోమయ్య మరణించగా విషయం తెలుసుకున్న పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు చిలుకూరి నర్సయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, తోటకూరి రమేష్, ఉప్పుల ప్రకాష్,గోడిశాల శ్రీనివాస్, రెడ్డి రాజుల కిష్టయ్య, రెడ్డిరాజుల రమేష్, కారుపోతుల మహేందర్, తోటకూరి మహేష్, కారుపోతుల సురేష్, రెడ్డిరాజుల ఎల్లప్ప పాల్గొన్నారు.

## పసిబాబును ఆదుకోవాలని తల్లిదండ్రుల విన్నపం

*రఘునాథపల్లి, ఆగష్టు1 ప్రభాతవార్త :*

మండలంలోని మండేలగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి బాబు-కళ్యాణి దంపతులకు కొద్దిరోజుల క్రితం బాబు జన్మించాడు. పుట్టుకతోనే శ్వాసకోశ నాళం, ఆహారనాళం అతుక్కుపోయింది. గుండెలో రంధ్రం పడింది. దీంతోపాటు ఒకే కిడ్నీ ఉండి అంకుర ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాబు ఆపరేషన్‌కు రూ.7లక్షలు అవసరం అవుతున్నాయని, నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయిన మండలగూడెం గ్రామానికిచెందిన ఆరూరి గంగా ఎల్లేశ్ దంపతులు బాధిత కుటుంబానికి రూ.5వేలు విరాళం అందించారు. ఈసందర్భంగా వారు ఇంకా ఎవరైనా విరాళం ఓదించే దాతలు ఉంటే బాధిత కుటుంబానికి తోచిన ఆర్థికసాయం అందించాలని కోరారు.

# మాదినేని భారతమ్మ మృతికి సిపిఎం జిల్లా కమిటి సంతాపం

**నివాళులర్పించిన తమ్మినేని, నున్నా**



**కార్పొరేషన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, మాతృమూర్తి మాదినేని భారతమ్మ(80) గురువారం ఖమ్మంలో మరణించారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు ఆమె మృతదేహాన్ని గురువారం సందర్శించి నివాళులర్పించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ తల్లి మాదినేని భారతమ్మ ఆకాల మరణం పట్ల సిపియం జిల్లా కమిటీ సంతాపం కుటుంబానికి సానుభూతి తెలియజేసినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలియజేశారు. భారతమ్మ వామపక్ష కుటుంబాల నుండి వచ్చారని, అభ్యుదయ భావాలు కలిగిన ఆమె, పిల్లలను కూడా వామపక్ష భావాలవైపు నడిపించారని, వారి పెద్ద కుమారుడు రమేష్ ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటి సభ్యుడుగా రైతు సంఘం జిల్లా అద్యక్షుడుగా పనిచేస్తున్నారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, ఎం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, సిహెచ్.కోటేశ్వరరావు, బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఆర్.ప్రకాష్,ఎస్కె.బషీరుద్దీన్, కుటుంబరావు, వర్మ, ఎస్.కె.వి.ఎ.మీరా, సత్తెనపల్లి శ్రీను, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, పి.సంగయ్య, తదితర నాయకులు నివాళులర్పించారు.



# సీఎం,మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

**ఖమ్మంకల్చరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఖమ్మం మయూరి సెంటర్ తెలంగాణ సాంస్కృతిక సారధి ఉమ్మడి ఖమ్మంజిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిల చిత్రపటాలకు అమరవీరుల స్థూపం వద్ద పాలాభిషేకం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులకు పిఆర్‌సి వేతనం పెంచి వారి బ్రతుకులకు భరోసా కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఉమ్మడి ఖమ్మంజిల్లా కళాకారులు పమ్మి, రవి, జాన్, బొమ్మర ముత్యం, జల్లానగేష్, గోవింద గురవయ్య, కొమ్ము రమేష్, అమెరికా హుస్సెన్, మిమిక్రి భద్ర, ఫైర్‌రవి, చాపలమడుగు కోటేశ్వరరావు, నకిరికంటి వెంకట్, పాగి వెంకన్న, మేడ ముత్తయ్య, పల్లెల రాము, పరిశాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీ పొందిన లబ్దిదారులకు అవగాహన

**రఘునాథపాలెం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలోని సన్న,చిన్నకారు రైతులకు రుణమాఫీ రావడం ఎంతో ఆనందదాయకమని జిల్లా వ్యవసాయ అధికారి ముండ్లపాటి విజయనిర్మల సంభాషించారు. గురువారం రఘునాథపాలెం మండలం గణేశ్వరం గ్రామంలో రుణమాఫీ పొందిన లబ్దిదారులతో ముఖాముఖీగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాఫీ పొందిన ప్రతి రైతు తమ సంతోషాన్ని అధికారులతో పంచుకోవడం శుభపరిణామన్నారు. వ్యవసాయ సీజన్‌లో రుణమాఫీ రావడంతో పాటు విత్తనాలు ఎరువులు కొనుగోలుకు ఉపయోగపడుతుందన్నారు. వివిధ కారణాల రీత్యా రుణమాఫీ ఉందని రైతులకు వాటి స్థితిగతులు విధి విధానాలను రీత్యా రుణమాఫీ ఉందని రైతులకు వాటి స్థితిగతులు విధి విధానాలను వివరించారు. తొలి విడత లక్ష, మలి విడత లక్షన్నర మాఫీ అయిన సందర్బంలో మూడో విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల మాఫీ వర్తిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కరరావు, రైతు ప్రతినిధులు తమ్మినేని నాగేశ్వరరావు, బాదావత్తు శైలజ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

-మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి
-సంపద వనాల పర్యవేక్షణ లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం
-ఎపీఓ, టీఏలకు షోకజ్ నోటీసులు
-జిల్లా కల్టెర్ తేజస్ నంద్ లాల్ పవార్



***నడిగూడెం, ఆగస్టు 1, ప్రభాతవార్త:*** నడిగూడెం నాగార్జునసాగర్ ఎడమ కాల గటట్టుపై ఏర్పాటు చేసిన సంపద వనాలను కలెక్టర్ ఆకస్మికంగా గురువారం సందర్శించారు. వాటి నిర్వహణ సరిగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలకు ఎక్కడ నీరు పెట్టినట్టుగా కనిపించడం లేదని, నిర్వహణ సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ పి.సురేష్, ఈసీ శ్రీనివాసరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద వనాల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వలన ఈ దుస్తికి వచ్చిందని ఎంపీడీవో సయ్యద్ ఇన్మానుయేల్ మందలించారరు. సంపదమానాల నిర్వాణ పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విదులపట్ల నిర్లక్ష్యం వేయించినందుకు ఏపీఓ శ్రీనివాస్, టీఏ సురేష్‌కు కలెక్టర్ షోకాజ్ నోటీసు ఇవ్వమని ఏఓకు ఆదేశించారు. విధుల హాజరవుతున్న డాక్టర్ టి.విద్యాసాగర్‌ను కలెక్టర్ ఇప్పుడు సమయం ఎంత అయింది మీరు ఎన్ని గంటలకు విధులకు వస్తున్నారని తన గడియారం వైపు చూస్తూ మందలించారు. అనంతరం నడిగూడెం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నడిగూడెంలోని శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ ఫెర్టిలైజర్స్ షాప్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం కస్తూర్బా పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రైతు వేదికను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతు వేదిక ఆవరణలో పిచ్చి మొక్కలతో ఉన్న స్థలాన్ని పరిశీలించి వాటిని శుభ్రం చేసి మొక్కలు నాటాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ తెలిపారు.

# అంబటి బ్రదర్స్‌ఔదార్యం

**ఖమ్మం రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు అంబటి సుబ్బారావు బ్రదర్స్ గురువార ఔదార్యం చాటుకున్నారు.ఆయన తమ్ముడు అంబటి ఉపేందర్, మరో తమ్ముడు అంబటి నాగేశ్వరరావు కుమారుడు అంబటి సాత్విక్ పుట్టిన రోజులను పురస్కరించుకొని గ్రామానికి చెందిన తుమాటి సంగయ్యకు మూడు చక్రాల సైకిల్‌ను బహుకరించారు. తన సమస్యను గుర్తించి మూడు చక్రాల సైకిల్‌ను బహుకరించిన అంబటి బ్రదర్స్,సంగయ్య దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి ఈశ్వర్, సప్పిడి ప్రభాకర్‌రెడ్డి, సలావది రాజేష్, గొడ్డుగొర్ల గురవయ్య, కందుల సాయి, తూమాటి త్రినాథ్,రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.